# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 3, సంచిక 2 | జనవరి, 2023 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6 | బహిరంగ వేదిక |
| 7-8 | ఆలంబన క్షేత్రం |
| 9 | ఏ.ఐ.ఎస్.కే.ఏ. |
| 10 | తెలంగాణ |
| 10-11 | ఆంధ్ర ప్రదేశ్ |
| 12, 13 | ఛత్తీస్ గఢ్ |
| 14 | ఇతర రాష్ట్రాలు |
| 15 | కలం స్నేహితులు |
| 16 | వ్యవస్థాపక సీమ |
| 17 | వివాహ వేదిక |
| 18 | ప్రతిభాస్థలి |
| 19 | మన యూట్యూబర్స్ |
| 20 | ఆరోగ్యమస్తు |
| 21 | సౌందర్యమస్తు |
| 22 | భూగ్రహాన్ని కాపాడుదాం |
| 23 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక పేజీ |


## బలివాడ హరిబాబు వారి స్ట్రయిట్ ఫార్వర్డ్

శిష్టకరణాలు అంటే... శ్రేష్టమైన పవిత్రమైన భారతీయ సంతానం అంటారు. మనకి... కరణ పొడికి... కాటికి పోయిన నమ్మకూడదు, అనే సామెత నాటి నుండి నేటికీ వరకు కూడా ఎవరో పిరికి వెదవలు సృష్టించే పదం.

ఇలా సృష్టించే వారికి కనీసం మన ఆలోచనలతోనైనా సమాధానం చెబుదామా? మనం ఎవరికైనా ద్రోహం చేశామా? ఏ భూములైన కబ్జాలు చేసామా? కాకపోతే చచ్చేదాకా నమ్మకూడదు అంటే మనం చేసిన ద్రోహం ఏమిటి?

జాతస్య మరణం ధ్రువం – ఇది గీతకారుడు ఉవాచా. ఘంటసాల వారి అనువాదం – పుట్టిన ప్రతి ప్రాణికి మరణం తప్పదు. వారి ఖర్మానుసారం తిరిగి జన్మించక తప్పదు అని కదా అర్థం. మరి ఎందుకు భయం పిరికితనం? రండి మనమందరం కలిసి ఆదిత్య 360లాగా టైం మిషన్లో వెనక్కి వెళ్లి మన పూర్వీకులు ఎంత ధైర్యస్తులో చూద్దాం. మన పూర్వీకుల గొప్పదనం వారి ధర్య సాహసాలు తెలుసు కుందాం.

సాహిత్య రంగంలో ఎనలేని కృషి, సేవలు చేసిన కీ.శే. డబ్బీరు వెంకటరాయ బిశ్వగరుడు, డబ్బీరు భాస్కర తీర్థులు, కల్లేపల్లి వరాహ నరసింహవయా కరణులు, కల్లేపల్లి వెంకట నృసింహ మూర్తి కవీంద్రులు, లక్ష్మీనారాయణ పాఠకులు, డబ్బిరు దాలయ్యా పాఠకులు, డబ్బీరు భాస్కర కవీంద్రులు, బలివాడ వరాహ నరసింహులు, వెంకయ్యా సిద్ధాంతి గారు, మంగయ్యా సిద్ధాంతి గారు, భీమారావు పాత్రుడు గారు. వంటి వందలాది కవీంద్రులు మహానుభావులు.

స్వాతంత్ర ఉద్యమంలో మన వాళ్ళ ఉనికి, ఎంతో ఎందరో దేశభక్తులు. స్వాతంత్ర సమరంలో శిష్ట కరణములు దేశభివృద్ధి లో అహరహం కష్టించి తెలివితో పనిచేసేవారు. ఉపాధ్యాయులుగా శిష్టకరణములకు ఒక విశిష్ట స్థానం, ఒక ప్రత్యేకత ఉన్నది. ఉపాధ్యాయులుగా శిష్టకరణములు వారికి వారే సాటి అన్నారు. కీర్తిశేషులు రావు సాహెబ్ శ్రీ గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు లిపిన గణిత గణితంబున విపుల జ్యోతిష్యమునందు పెద్ద ఎగుచునుండ పుడమి శిష్ట కరణములు ఎప్పుడు విధర్మములు. అంటే దశ సేవలో మన వాళ్ళ స్థాయి ఏ స్థానంలో ఉన్నదో గమనించగలరు. పేరేన్నిక గన్న కుటుంబాలెన్నో. వీరు నలుగురుకి అన్నం పెట్టేవారే, సాటి కులస్తులకు వసతి - భోజనసౌకర్యాలు కల్పించిన వారే. మరుగున పడిన మన పూర్వీకులు దేశం పట్ల భయ భక్తులు కలిగిన జాతీయ వాదులు, సనాతన ధర్మ పరిరక్షకులు. వీరితో ధర్మం, దేశభక్తి, న్యాయం విషయాలలో ఎవరి వాదనలతో వీరిని గెలవలేరు. వీరందరూ మనం స గర్వంగా చెప్పుకున్న శిష్టకారణాలే. అసువులు బాసిన ఎందరో శిష్టకరణ సమర సేనానులున్నారు.

తమ ఆస్తులను, ప్రాణాలను త్యాగం చేసే దీరవనితలున్నారు. శిష్టకరణ ధీరుల పరిచయాల సంచిక వ్రాయాలని ఉంది. అందుకే నాజాతి ఇలా గర్వాంగా చెబుతుంది నేను శిష్టకరణాన్ని...

తరువాత తరాలకు మన గతవైభవం అదా? ఇప్పుడు ఇదా! అని తెలియజేయాలని ఉద్దేశం తో ఈ నా స్ట్రెయిట్ ఫార్వర్డ్...

ఎంతో మంది యువతీ యువకులు నాతో మాట్లాడుతున్నప్పుడు, నేను చెప్పేది ఒక్కటే సమాజం మనల్ని ఆక్రమించుకోవడం తేలిక, కాని సమాజం లో మనం నిలబడి, ఈ దేశానికీ మనమేం చేసాం అనేది ముఖ్యం అంటూ యువతను ప్రోత్సాహిస్తూ... ఈ బలివాడ హరిబాబు వారి స్ట్రయిట్ ఫార్వర్డ్.

## కొన్ని అస్వీకారాలు


ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.


ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# కీర్తి కిరీటాలు

## విశిష్ట సేవరత్న పురస్కారాలు



విశాఖపట్నంలో ప్రకాశంజిల్లా మార్కాపూర్ కుచెందిన ఆదరణ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం (ఇంటర్నేషనల్ వాలంటీర్స్ డే) సందర్భంగా విశిష్ట సేవారత్న పురస్కారాలు ప్రదానంచేశారు. ఈ పురస్కారాలు అందుకున్నవారిలో మన శిష్టకరణ ప్రముఖులు డా. డబ్బీరు శ్రీకాంత్, శ్రీ బలివాడ హరిబాబు మరియు శ్రీ బలివాడ సత్యారావు లున్నారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

## ఎన్. జి. ఓ. సెక్రటరీ గా శ్రీ గోవింద్

శ్రీకాకుళం ఎన్ జి ఓ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మన శిష్టకరణం ప్రముఖ నాయకులు, శ్రీకాకుళం వాస్తవ్యులు అయిన శ్రీ ఆర్. గోవింద పట్నాయక్, సూపరింటెండెంట్, వి ఆర్ ఆర్ వంశధార సర్కిల్, శ్రీకాకుళం వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.



## "అరసం" కవి సమ్మేళనం

విశాఖపట్నంలో విశాలాంధ్ర పుస్తకప్రదర్శన వేదికగా అరసం (అభ్యుదయ రచయితల సంఘం) వారి ఆధ్వర్యంలో జరిగిన కవిసమ్మేళనంలో కవితాపఠనం చేసిన మన శిష్టకరణ కవివరేణ్యులు, సహృదయసాహితి – విశాఖ అధ్యక్షులు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు. వీరికి అభినందనలు.




## 2022 లో శ్రీ ఉమామహేశ్వరరావు పురస్కారాలు

పార్వతీపురానికి చెందిన శిష్టకరణ బాలసాహితీవేత్త శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు 2022 సంవత్సరంలో పొందిన పురస్కారాలు, సన్మానాలు.

- "నారంశెట్టి బాల సాహితీ పీఠం" వారు తేదీ 13-21-2022 న పురస్కారం, రూ. 5,000/- తో సత్కరించారు.
- "అభినందన సేవ సంస్థ" విజయనగరం వారు 14-10-2022 న దుశ్శాలువతో పాటు రూ. 5,116/- తో సత్కరించారు.
- ప్రపంచ టూరిజం దినోత్సవం 27-09-2022 సందర్భంగా "టీవీ టూరిజం" డైరెక్టర్ గారిచే సన్మానం.
- "బాలబాట" బాలల మాసపత్రిక వారిచే "ఆజాదికా అమృత్ మహోత్సవ్" సందర్భంగా 15-08-2022 న సత్కారం.






## అంతర్జాతీయ సదస్సుకు హాజరైన శ్రీ డి.వి.ఆర్.మూర్తి

హైదరాబాద్‌కు చెందిన శ్రీ డబ్బిరు వెంకట రమణ మూర్తి డిసెంబరు 1 నుండి 3వ తేదీ వరకు నిర్వహించబడిన జియో-ఇన్ఫర్మేటిక్స్ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ ఎర్త్ అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో ఆహ్వానించబడిన ప్రతినిధిగా హాజరయ్యారు. సదస్సులో టెక్నికల్ సెషన్ కు ఛైర్మన్ గా ఉన్నందుకు తనకు ఈ సన్మానం దక్కడం గౌరవంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.

తెలంగాణ యూనివర్సిటీ, జె.ఎన్. యూనివర్సిటీ ఢిల్లీ, ఉస్మానియా & ఆంధ్రా యూనివర్సిటీల ప్రొఫెసర్లు, విభాగాధిపతి, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ మరియు ఇతర ఫ్యాకల్టీతో ఆయనను ఇక్కడ చూడవచ్చు.



## బెస్ట్ స్టూడెంట్ అవార్డు

శిష్టకరణ ప్రముఖులు శ్రీ మానాపురం భాస్కరరావు మనవడు (కూతురు కొడుకు) శ్రీ గండ్రేటి పరమేష్, సుధ దంపతుల కుమారుడు చి. గండ్రేటి గౌతం పట్నాయక్ దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అనకాపల్లి, టెక్నికల్ ఈవెంట్ లో మిజోరం గవర్నర్ గౌరవ శ్రీ కంభంపాటి హరిబాబు గారి చేతుల మీదుగా బెస్ట్ స్టూడెంట్ అవార్డు అందుకున్న శుభ సందర్భంగా, ఎండాడ బ్రాంచ్ శిష్టకరణ సేవా సంఘం కార్యవర్గ కుటుంబ సభ్యులు తరఫున హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేసారు.



# కీర్తి కిరీటాలు

## అంతరిక్ష శాస్త్రవేత్తల సదస్సులో యువ ప్రతినిధి




శ్రీమతి సారా స్టోరీ భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషన్ యొక్క అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో వెంకట్ రామన్ పట్నాయక్ గురించి ప్రస్తావించారు.

9 తొమ్మిదేళ్ల వయసున్న మన శిష్టకరణం అంతరిక్ష శాస్త్రవేత్త, మాస్టర్ వెంకట్ రామన్ పట్నాయక్ ఇటీవల అతి పిన్న వయస్కుడిగా స్పేస్ టెక్నాలజిస్ట్ మరియు సైంటిస్ట్ కాన్ఫ్లేవ్‌కు హాజరయ్యాడు. వండర్ బాయ్ గా పేరు తెచ్చుకున్నాడు. గర్వంగా అనిపిస్తుంది. దేవుడు అతన్ని ఆశీర్వదిస్తాడు.

లేఖ అతనిని మరియు అతని తల్లిదండ్రులను అభినందిస్తుంది. గర్వించదగిన ఈ బాలుడికి ఉజ్వల భవిష్యత్తు కోసం ఆశీస్సులు. మన సిష్టకరణం మాసపత్రిక సిష్టకరణం లేఖ డిసెంబర్ 2022 సంచికలో ప్రచురించబడిన ఒక కథనంలో అతనిని కవర్ చేసింది.

## చి. నీహారిక నృత్య ప్రదర్శన



రాజమండ్రి రాజానగరం వాస్తవ్యులు శ్రీ డబ్బీరు జానకిరామ్ గారి అమ్మాయి చి. డబ్బీరు నీహారిక 11-12-2022 నాడు కాకినాడ లో జరిగిన నృత్యోత్సవంలో పాల్గొన్న సందర్భంగా ప్రశంసా పత్రం, మెమెంటోను నిర్వాహకుల నుండి అందుకున్నారు.

800 మంది నృత్యకళాకారులు పాల్గొన్న ఈ మెగా నృత్యోత్సవంలో పాల్గొని ప్రశంసలందుకున్నందుకు అభినందనలు తెలుపుదాం.



## తండ్రి జ్ఞాపకార్థం గాంధీ విగ్రహం ఏర్పాటు




శ్రీకాకుళం జిల్లా యారబాడు గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో కీ.శే. ఉరిటి గోవర్ధన రావు గారి జ్ఞాపకార్థం వారి తనయుడు శ్రీ ఉరిటి కిరణ్ బాబు గారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ గారి విగ్రహాన్ని గౌరవ శాసనసభ్యులు, మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ ధర్మాన కృష్ణదాసుగారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ లాఠ్ కర్ గారు కూడా హాజరయినారు.



## శ్రీ సుధీర్ కు 2022 ఇండియన్ అచీవర్స్ అవార్డ్




శ్రీ సుధీర్ దశమంతరావు, న్యూఢిల్లీ, డైరెక్టర్ & హెడ్ - గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ - ఆసియా పసిఫిక్, బోస్టన్ సైంటిఫిక్, ఇటీవల జరిగిన కార్యక్రమంలో ఇండియన్ అచీవర్స్ అవార్డ్ 2022తో సత్కరించారు. లేఖ నుండి అభినందనలు.

శ్రీ సుధీర్ లొకేషన్‌లలో బహుళ బృందాలను నిర్మించి, బహుళ సాంస్కృతిక బృందాలకు నాయకత్వం వహించి, సంస్థలకు గొప్ప విలువను అందించే గ్లోబల్ పాత్రలలో పని చేస్తున్న నాయకుడు. అతను అనేక సంస్థలకు సలహా మండలిలో ఉన్నాడు. కోచింగ్ మరియు అభివృద్ధి చేయడంలో ఉద్వేగభరితమైన నాయకుడు. అనేక ఫోరమ్‌ల కోసం కోరిన స్పీకర్. అతను వివిధ B పాఠశాలలు & సంస్థలలో జ్ఞానం మరియు అనుభవాన్ని పంచుకునే వ్యక్తి. షేర్డ్ సర్వీసెస్ ఇండస్ట్రీ మరియు ఇన్నోవేషన్‌లో యాక్టివ్ కంట్రిబ్యూటర్. మొత్తంమీద, విద్య, పరిశ్రమ మరియు ప్రభుత్వ విధానాల ఏకీకరణలో అత్యుత్తమంగా కృషి చేసే నాయకుడు.

## శ్రీ నాగరాజు కు మంత్రి రోజా చే సత్కారం



వి.జే.ఎఫ్. మీడియా అవార్డ్స్ కమిటీ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్, కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజు పట్నాయక్‌కు రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సత్కరించారు. సిరిపురం వియంఆర్డిఏ చిల్డ్రన్ ఎరీనాలో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు పేరిట జరుగుతున్న జానపద శాస్త్రీయ కళారూపాల ఉత్తరాంధ్ర జోనల్ స్థాయి పోటీలు సందర్భంగా ఇక్కడ జానపద కళారూపాలకు న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్న నాగరాజు పట్నాయక్ ను రోజా సత్కరించారు. నాగరాజు పట్నాయక్ సుమారు 18 ఏళ్లుగా సాంప్రదాయ కలాంశాలలో వందలాది మంది చిన్నారులకు స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ అనే సంస్థద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తూ వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలకు ఎంపికయ్యే విధంగా తీర్చిదిద్దుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరిగే ప్రముఖ కార్యక్రమాలతో పాటు, థాయిలాండ్, శ్రీలంక, ఇండోనేషియా, నేపాల్ వంటిదేశాల్లో జరిగిన ఇంటర్నేషనల్ ఫోక్లోర్ ఫెస్టివల్ కు అనుగుణంగా ప్రదర్శనిస్తూ విశాఖకు భారత్ కూ పేరు ప్రతిష్టలు తెస్తున్నారు.

## యువ పైలట్ చి. వర్షకు నారీ శక్తి అవార్డు

ఒడిశా కు చెందిన మన శిష్టకరణం మహిళా పైలట్‌ని చి అభినందిద్దాం. కొట్టక్కి వర్ష (శ్రీమతి బిపాషా కొట్టాకి మరియు లేట్ కొట్టాకి వి సతీష్‌ల గర్వించదగిన కుమార్తె) ను అభినందిద్దాం. ఆమె కమర్షియల్ పైలట్ లైసెన్స్‌తో త్వరలో కమర్షియల్ పైలట్ కాబోతోంది. 3-12-2022 న జరిగిన ఒడిషా కాన్‌క్లేవ్‌లో గౌరవనీయులైన ఒడిశా ముఖ్యమంత్రి శ్రీ నవీన్ పట్నాయక్ జీ యొక్క సమర్థ నాయకత్వంలో ఆమెకు నారీ శక్తి అవార్డు లభించింది.

ప్రముఖ పైలట్ దివంగత బిజూ పట్నాయక్ స్వస్థలం ఒడిశా రాష్ట్రానికి చెందిన చి వర్షకు 'లేఖ' నుంచి హృదయపూర్వక అభినందనలు.



# కీర్తి కిరీటాలు

## చి. గాయత్రి కి బంగారు పతకం



రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో 9 వ తరగతి చదువుతున్న చి. కాశీమహంతి గాయత్రి, మేఘవరం, బోరుభద్ర, శ్రీకాకుళం జిల్లా, బంగారు పతాకం సాధించి నందుకు అభినందనలు. చిత్ర కళా పరిషత్, అమలాపురం వారు చిత్రలేఖన చిత్రాని కి గాను బంగారు పతాకం అందించారు.

## శ్రీ ఉమాశంకర్ కు ఎక్సలెన్స్ సర్వీస్ అవార్డు

లయన్స్ క్లబ్‌లో తన సేవలకు గాను 13-12-2022న విజయవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ ఇమ్మీడియట్ పాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ & LCIF చైర్‌పర్సన్, లయన్స్ క్లబ్ జిల్లా 316D విజయవాడ పర్యటన సందర్భంగా, Ln శ్రీ డగ్లస్ X. అలెగ్జాండర్ చేతుల మీదుగా ఎక్సలెన్స్ సర్వీస్ అవార్డుతో సత్కరించినందుకు విజయవాడకు చెందిన కృష్ణా జిల్లా శిష్టకరణం సంఘం అధ్యక్షుడు శ్రీ గుమ్మా ఉమాశంకర్ రావు పట్నాయక్ కు లేఖ అభినందనలు.




## "సూర్య" స్టాఫ్ రిపోర్టర్ గా శ్రీ సూర్యనారాయణ మూర్తి



పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలో సూర్య తెలుగు దినపత్రిక జిల్లా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మన్యం జిల్లాకి కొత్తగా స్టాప్ రిపోర్టర్ గా పార్వతీపురం వాస్తవ్యులు, శిష్టకరణ సీనియర్ జర్నలిస్టు అయిన శ్రీ రాజమహంతి సూర్యనారాయణ మూర్తి గారిని నియమించడం జరిగినది. స్టాప్ రిపోర్టర్గా అన్ని బాధ్యతలను చేపట్టిన సూర్య నారాయణ మూర్తి గారికి అభినందనలు తెలియజేద్దాం.

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభ ల్లో శిష్టకరణాలు



23-12-2022 మరియు 24-12-2022 తేదీలలో విజయవాడలో ఘనంగా జరిగిన 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు లో పాల్గొని వన్నెతెచ్చిన మన శిష్టకరణ కవులు, రచయితలు మరియు సాహితీకారులు.

1) మరియు 2) శ్రీ బెహరా ఉమామహేశ్వర రావు గారు యన్ టి రామారావు వేదికపై జరిగిన సదస్సులో సామాజిక మార్పులు-సాహిత్య ప్రక్రియలు అంశంపై ప్రసంగించి ప్రశంసలందుకున్నారు.

3) శ్రీ శరత్కవి (శ్రీ డబ్బీరు వెంకట రమణ మూర్తి) గారు మరియు శ్రీ మోటూరి నారాయణరావు గార్ల కవితలతో ఉన్న కవితా సంకలనం "ప్రపంచ తెలుగు కవి కిరణాలు" పుస్తకావిష్కరణ ఆదికవినన్నయ్య వేదికపై రచయితలు, కవుల సమక్షంలో జరిగినది.

4) శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు 24-12-2022 నాడు పివి నరసింహారావు గారి వేదికమీద కవి సత్కారం అందుకున్నారు.

5) మరియు 6) శ్రీ సదాశివుని లక్ష్మణరావు కవిసమ్మేళనంలో వరసలో మూడవకవిగా రైతన్నకు శతకోటి వందనాలు అన్న కవితను కవితా పఠనంచేసి సన్మానాన్ని ప్రశంసలను అందుకున్నారు.

అలాగే ఆ ప్రాంగణంలో ప్రదర్శన మరియు అమ్మకానికి ఉంచిన ప్రపంచంలోనే అతిపెద్దగ్రంథం దగ్గరలో ఫోటోకి పోజిచ్చారు. (దివ్యవేదవాణి... పేజీలు 4100 సైజు 15x20 అంగుళాలు... బరువు 28 కేజీలు. ధర... రూ 24,000/- మొబైల్ ఫోన్ 9441200322)

7) సాహితీ చైతన్యకిరణాలు, బాలకథానిలయం వ్యవస్థాపక అధ్యక్షులు భోగెల ఉమామహేశ్వరరావు (ఉమాకవి) ఆధ్వర్యంలో తెలుగు భాష పై ప్రపంచ తెలుగు మహాసభల కు హాజరైన 60 మంది కవులు తో కవితా సంకలనం పుస్తకం, హైదరాబాద్ కు చెందిన మోటూరు నారాయణ రావు తదితరులు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఇందులో శ్రీ డబ్బీరు వెంకట రమణ మూర్తి కవితలు "తీయనైన తెలుగు భాష" ప్రచురించారు.

మన శిష్టకరణ సాహితీకారులకు అభినందనలు తెలియజేద్దాం

*- సదాశివుని లక్ష్మణరావు*

## హర్షవర్ధన్ చేతులమీదుగా శ్రీ సురేష్ పుస్తకావిష్కరణ

నటుడు, రచయిత శ్రీ బాసంగి సురేష్ రచించిన 'కవితా చిత్రమ్' పుస్తకావిష్కరణ, మరియు ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'మట్టి మనిషి' ఫిల్మ్ ప్రివ్యూ డిసెంబర్ 18 వ తేదీన హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్ లో జరిగాయి.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా నటుడు, రచయిత, దర్శకుడు హర్షవర్ధన్, గౌరవ అతిథి గా పద్మశ్రీ పురస్కార గ్రహీత చింతల వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ పుస్తకావిష్కరణ మరియు ఫిల్మ్ ప్రివ్యూ హర్షవర్ధన్ చేతుల మీదగా జరిగింది.

ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ చింతల వెంకటరెడ్డి గారు ఒక శాస్త్రజ్ఞుడని ఆయన విజయం చిన్న విజయం కాదని, ఆయన స్ఫూర్తి తో తీసిన 'మట్టిమనిషి' డెమో ఫిల్మ్ బాగుందని, మట్టిమనిషి లో ప్రధానపాత్రలో బాసంగి సురేష్ బాగా చేసారు, ఇది అతనికి ఒక మంచి ప్రమోషనల్ ఫిల్మ్ గా ఉపయోగపడుతుందని అనుకుంటున్నాను అన్నారు.

షేడ్స్ స్టూడియో సి.ఇ.ఓ దేవీ ప్రసాద్ మాట్లాడుతూ బాసంగి సురేష్ గారికి సినిమా రంగం పై చాలా మక్కువ, ప్రభుత్వ



ఉద్యోగం నుండి స్వచ్ఛంద విరమణ తీసుకొని షార్ట్ ఫిల్మ్ తీస్తూ ఓపిక పట్టుదలతో శ్రమిస్తూ మాలాంటి వాళ్ళకు స్ఫూర్తి కలిగిస్తున్నారన్నారు.

ఈ సందర్భంగా శ్రీ బాసంగి సురేష్ ని లేఖ బృందం అభినందనలు తెలియచేస్తుంది.

# సంపాదకీయం

## "మృదు సంభాషణ" ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

సమస్త శిష్టకరణ కుల బంధువులకు "లేఖ" సహస్ర హృదయపూర్వక నమస్సుమాంజలి.



డిసెంబర్ మాసం 22 శిష్టకరణ సమాజం లో ఐక్యత ను చాటుకొంది. ఢిల్లీ నుంచి పార్వతీపురం వరకు జరిగిన వివిధ ఆత్మీయ సమ్మేళనాలు లో ఇది విశదమైనది. వివిధ రంగాల్లో మనవారి ప్రతిభ బయటకువచ్చింది. ఇలాగే ముందుందు కొనసాగాలని ఆశిద్దాం.

ఇకపోతే ఈసారి కొన్ని మాటలు మృదు సంభాషణ గురుంచి...

ఇక మన వారు వాక్ చాతుర్యం కు పెట్టింది పేరు. కానీ కొన్నిసార్లు మన అయితే మన శత్రువు అవుతుంది.

గీతలో భగవంతుడు మనిషికి ఆహ్లాదకరంగా మాట్లాడటం నేర్చుకొమ్మని చెబుతాడు. రెచ్చగొట్టి, ప్రలాపాలుగా అనిపించే మాటలు వద్దన్నాడు. అటువంటి మాటలు తనకు వినిపించిన తక్షణమే స్పందించవద్దన్నాడు. సత్యాన్ని ప్రతిబింబించేవి, ప్రియమైనవి, ఎదుటి వ్యక్తి హితాన్ని కోరేవిలా మాటలుండాలన్నాడు. ఆ విధంగా మాట్లాడగలవాడిని 'వాక్ తపస్వి' అన్నాడు.

మనిషి తనను తాను సమర్థించుకునేందుకు మాట్లాడు తున్నానని ఎవరికీ అనిపించనీయ కూడదు. అదే ఉద్దేశమైతే అతడు మాట్లాడకుండా ఉండటమే మంచిది.

ఆచితూచి మాట్లాడటం అందరికీ చేతకాని అభ్యాసం. మాట నేర్పు ఉన్నవారినే మహారాజులు రాయబారులుగా, మహామంత్రులుగా నియమించుకునేవారు. రామాయణంలో హనుమంతుడు, భారతంలో విదురుడు, సంజయుడు, కృష్ణరాయల అమాత్యుడు తిమ్మరుసు... అటువంటి మాటకారులే.

మంచి ముత్యాలనిపించే మాటలెప్పుడూ మెరుస్తూనే ఉంటాయి. అవి పండితులకైనా పామరులకైనా శాశ్వతంగా వినపడతాయి.

వ్యక్తులు, వ్యవస్థలను విమర్శించడమొక్కటే లక్ష్యం కాకుండా, ఛలోక్తులతో నర్మగర్భంగా, లోకజ్ఞానాన్ని ప్రస్ఫుటించే పొడుపు కథలు ఉపమానాలతో మాట్లాడిన మాటలు, ఆత్మవిమర్శకు అవకాశము ఇవ్వడమే కాక, కాల పరీక్షకు సైతం నిలబెడతాయి. అ వాగ్ధాటితో నిజాన్ని వక్రీకరించేవారు వక్తలనిపించుకోలేరు.

మాట్లాడవలసి వచ్చినప్పుడు మాట్లాడకపోవటమూ మహాపరాధమే. ధృతరాష్ట్రుడు అవసరమైనప్పుడు నోరు మెదపకుండా ఉండటం మహాభారత యుద్ధానికి ముఖ్యకారణమని విశ్లేషకుల అభిప్రాయం.

వాక్ స్వాతంత్ర్యంతో మనిషికి వచ్చే స్వతంత్రం ప్రత్యేకమైనదైనా నిజాన్ని నిర్భయంగా చెప్పడానికే అది ఉన్నదని మనుషులు గ్రహించాలి.

మాటకు మంత్రానికుండే ప్రభావం ఉంటుంది. అది వరమిచ్చేదిలా ఉండాలి కానీ శపమిచ్చేలా ఉండకూడదు. మనుషులను కలపాలి కానీ విడదీయకూడదు. ఆ గ్రహింపు ఉంటే మనమంతా మంత్రద్రష్టలవుతారు!

ఇల్లాటి మంచి మాటలతో మన ఆంగ్ల నూతన సంవత్సరం అందరు అవకాశములు అందివచ్చుకుని, మనవారికి సహాయమూ చేస్తూ, ఓబీసీ ప్రయత్నాలకు మన సహాయ సహకారాలు అందిస్తూ ముందుందుకు అభివృద్ధి పథము లో దూసుకుపోదాము.

ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తో...

"లేఖ" టీం


*సర్వ శిష్టకరణ జన సుఖినోభవంతు "

- జె.వి. చంద్రబాబు

# ముఖాముఖీ

## "రాబోయే బంగారు రోజులు"

***ఒక బంగారు కవరింగ్ వ్యాపారవేత్త శిష్టకరణం సమాజానికి బంగారు రోజులు తీసుకురావడానికి కట్టుబడి ఉన్నారు. ఆశ్చర్యపోతున్నారా? అతను తన వ్యాపారంలో లేదా సామాజిక కార్యకలాపాల నిచ్చెనలో ఒక గ్రౌండ్ లెవెల్ వ్యక్తి. అక్కుమహంతి రాజా వర్షనాలిటీ లోను మరియు చర్యల రెండింటిలోనూ అతని మహోన్నతమైన వ్యక్తిత్వం కోసం శిష్టకరణాలందరు జ్ఞాపకం చేసుకుంటారు. ప్రస్తుతము కృష్ణాజిల్లా శిష్ట కరణం సంఘం ఉపాధ్యక్షులుగాను, ఆంధ్ర రాష్ట్ర శిష్ట కరణం గౌరవ సలహాదారులుగాను ప్రస్తుతం పనిచేస్తున్నారు. మనం అతనిని మరింత అన్వేషిస్తాము.***



| శ్రీ అక్కుమహంతి రాజా | |
|---|---|
| తండ్రి: | అక్కుమహంతి రామారావు |
| తల్లి: | లక్ష్మి |
| భార్య: | సూర్య చంద్ర కుమారి |
| కొడుకు: | ఓం పవన్ రోహిత్ |
| కూతురు: | భవ్య సిరిక |
| జననం: | మచిలీపట్నం |

***దయచేసి మీ గురించి పంచుకోండి.***

మా తాత గారు శ్రీ అక్కుమహంతి చలపతిరావు ఉద్యోగ రీత్యా మచిలీపట్నం సమీపంలోని గూడూరు గ్రామం. అనంతరం మచిలీపట్నం శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో కార్యనిర్వహణాధికారిగా వచ్చారు. మా నాన్నగారు శ్రీ అక్కుమహంతి రామారావు కూడా మచిలీపట్నంలోనే పుట్టి పెరిగారు. నేను గోల్డ్ కవరింగ్ వ్యాపారంలో ఉన్నాను. నేను బంగారు కవరింగ్ వర్కర్‌గా రూ. 75/- జీతానికి పని చేశాను. ఈ రోజు, నేను చిత్ర గోల్డ్ కవరింగ్ కంపెనీకి యజమానిని. గాయని చిత్ర మమ్మల్ని సందర్శించిన సమయంలో ఆమె పేరు పెట్టాము. ఈ రోజు బ్రాండ్ A.P లో ప్రజాదరణ పొందింది.

***దయచేసి మీ సామాజిక కార్యకలాపాలు***

నేను కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా పనిచేసినప్పుడు, కడియం నుంచి సుమారు ఐదు వేల మొక్కలు తీసుకొచ్చి మచిలీపట్నంలోని పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, బస్టాండ్‌లు, రోడ్లకు ఇరువైపులా నాటాము. పర్యావరణాన్ని మెరుగుపరచడంలో ఈ మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు మరియు 100% సాధనతో పనిని పూర్తి చేసాము.

***శిష్టకరణ టీడీపీ సాధికార సమితి గురించి తెలుసుకున్నాం. దయచేసి దాని గురించి కొంచెం చెప్పండి.***

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్, ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు, కింజరాపు అచ్చం నాయుడు, రాష్ట్ర బిసి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కొల్లు రవీంద్ర " శిష్టకరణ తెలుగుదేశం పార్టీ సాధికార సమితి"ని స్థాపించి ఒక కన్వీనర్ తో పాటు 14 సభ్యులను నియమించారు. ఈ సమితికి రాష్ట్ర కన్వీనర్‌గా నన్ను నియమించారు. రానున్న 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఈ శిష్టకరణ సాధికార సమితి కన్వీనర్ మరియు సభ్యులు పార్టీకి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసి, ఐక్యతతో టీడీపీకి అండగా ఉంటామని హామీ ఇచ్చాము.

***మీరు టిడిపి తో ఎలాగ కలిశారు?***



గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి మొదట వార్డు కార్యదర్శిగా, ఆ తర్వాత మచిలీపట్నం టౌన్ ప్రతినిధిగా, కృష్ణా జిల్లా కార్యదర్శిగా, ప్రస్తుతం ఏపీ రాష్ట్ర కన్వీనర్‌గా సేవలందిస్తున్నాను. ఆనాటి నుంచి నేటి వరకు టీడీపీలో అంచెలంచెలుగా ఎదిగాను. నేను ఇపుడు శ్రీ చంద్రబాబు నాయకత్వంలో పని చేస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబు గారితో ఓబీసీ విషయం చర్చించి హామీ తీసుకోవడం జరిగింది. నెల్లూరుకు చెందిన శిష్టకరణంలకు బీసీ సర్టిఫికెట్లు ఇప్పించేందుకు బీసీ కమిషన్‌తో మాట్లాడి హామీ తీసుకున్నాము. అంతేకాక శిష్టకరణాలు రాజకీయముగ వెనుకబడి ఉన్నాము,, పార్టీ అధికారములోకి వస్తే నామినేటెడ్ పదవులు మనవారికి ఎక్కువగా రావడానిక కృషి చేస్తాము.

***ఈ సమితి లక్ష్యాలు ఏమిటి?***

"శిష్టకరణ టీడీపీ సాధికార సమితి" లక్ష్యం AP రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మన కుల సభ్యులలో చురుకైన నాయకులు మరియు కార్యకర్తలను గుర్తించి, వారి ద్వారా వృత్తులు, మరియు ప్రాంతం/జిల్లా/పార్లమెంట్/అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా, మన సంఘం సభ్యుల సమస్యలను అధికారంలో ఉన్న నాయకుల దృష్టికి తీసుకు వెళ్లడం.

***లేఖపై మీ అభిప్రాయం***

ఈ సమాజానికి ఏదో చేయాలని ఒక్కొక్కరు ఒక రకంగా ఆలోచిస్తూ ఉంటారు ఆ ఆలోచన నుండి వచ్చినదే ఈ శిష్ట కరణ లేఖ. ఏమీ ఆశించకుండా మన తెలియని వ్యక్తులను మనకు పరిచయం చేయడం చాలా బాగుంది. లేఖ బృందం ప్రశంసలకు అర్హమైనది.

***అక్కుమహంతి రాజా ముందున్న పనులు చాలా పెద్దవి మరియు మన సహాయం చాలా అవసరం. లేఖ అతని ప్రయత్నాలలో విజయం సాధించాలని కోరుకుంటుంది.***

*ముఖాముఖీ – జె. వి. చంద్రబాబు*

*సంకలనం – మంత్రి నర్సింహారావు*

# బహిరంగ వేదిక

## జనవరి నెలలో ముఖ్యమైన రోజులు (తెలిసినవి, తెలియనివి)

**జనవరి 1 – గ్లోబల్ ఫ్యామిలీ డే:**

జనవరి ఒకటో తేదీ ఆంగ్ల సంవత్సరాది అని అందరకు తెలుసు కానీ మనం వదిలిపెడుతున్న ఇంకొక ముఖ్యమైన విషయం – జనవరి ఒకటో తేదీ గ్లోబల్ ఫ్యామిలీ డే. అంటే వసుధైక కుటుంబ దినోత్సవం. మనం, మన కుటుంబం తో పాటు – ప్రపంచం అంతా ఒకటే కుటుంబం. జాతి, మత ప్రాంత, దేశాలకు అతీతంగా అందరిదీ ఒకటే కుటుంబం అని చెప్పే దినం. మనమందరం, అసమానతలు, విద్వేషాలు విడనాడి ప్రపంచశాంతికి, ప్రపంచ వాతావరణ సమతుల్యతకు, ఏకీభావంతో ముందుకు వెళ్లడానికి తోడ్పడేదే వసుధైక కుటుంబ దినోత్సవం. ఈ రోజున దేశ నాయకులు అంతా వసుధైక కుటుంబం గురించి ఆలోచన చేయాలి; దేశాలను సానుకూల దృక్పథంతో నడిపించాలి. అప్పుడే ఈ భూగోళం మీద సహజీవనము, సమ భావనము, సమతా వాదము తో కూడిన వసుధైక కుటుంబాన్ని చూడగలం.

**జనవరి 9 – ప్రవాసి భారతీయ దివస్:**

విదేశాలలో ఉన్న భారతీయులు ఆయా దేశాలలోనే కాకుండా భారతదేశానికి కూడా చేస్తున్న సేవకు గుర్తింపుగా ప్రవాస భారతీయుల గురించి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటాము. ఈ సంవత్సరం ఈ దినోత్సవాన్ని భారతదేశ ప్రభుత్వం అధికారికంగా 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఇండోర్, మధ్యప్రదేశ్ లో జరుపుతుంది.

**జనవరి 12 – జాతీయ యువజన దినోత్సవం:**

భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన స్వామి వివేకానంద జన్మించిన జనవరి 12వ తేదీని జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకుంటాం. భారతదేశంలో ఉన్న నేటి యువత – భారతదేశపు పెద్ద ఆస్తి. మన దేశపు యువత ప్రపంచము నలుమూలల మన కీర్తి పతాకాలను ఎగురవేసి, మన దేశ భవిష్యత్తును తమ భుజాలపై మోయవలసిన అవసరం ఉంది. నేటి యువత నైతిక విలువలతో మన దేశాన్ని నడిపించడానికి ఉద్యుక్తులు కావాలి. స్వామి వివేకానంద స్ఫూర్తి, ఆశయాలతో జాతిని నడిపించాలి.

**జనవరి 14, 15, 16 – భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు:**

ఇవి తెలుగు వారి ప్రధానమైన పండుగలు. సంతోషాలు సంబరాలతో, బంధువులు, స్నేహితులతో, తెలుగువారి ఇండ్ల లోగిళ్లు వెలుగులు చిమ్ముతాయి. పల్లెలులో పంటలు ఇంటికి వచ్చి ధాన్యాగారాలుగా మారిన తరుణంలో ఆనందోత్సవాలతో ప్రజలు ఆప్యాయత, అనురాగాలతో ఈ పండుగలను జరుపుకుంటారు.

**జనవరి 24 – జాతీయ బాలికా దినోత్సవం:**

నేడు ఆడపిల్లలు అంటే సమాజంలో చిన్న చూపు. భారతదేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికలపై ప్రత్యేక దృష్టి సారించే దిశగా భారతదేశ ప్రభుత్వం ఈ దినోత్సవం పాటిస్తుంది. ఆడపిల్లలపై అసమానత్వం, వారి విద్య, వారి పోషణ, మరియు చట్టపరమైన హక్కుల గురించి అవగాహన కలిగించే విధంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటాం.

**జనవరి 25 – జాతీయ ఓటర్ల దినోత్సవం:**

ఈ దినోత్సవం గురించి వ్రాయాలంటే ముందుగా ఓటర్ వారి హక్కులు, ఓట్ల దుర్వినియోగం, ఓటర్లపై రాజకీయ నాయకుల ప్రభావం మొ|| వ్రాయాలి. అవి వ్రాయాలంటే అది ఒక సమగ్ర గ్రంథం అవుతుంది. కాబట్టి కొన్ని ముఖ్య విషయాలు మాత్రమే ఇక్కడ ప్రస్తావిస్తాను.

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. పాలకులను ప్రజలే తమ ఓటు ద్వారా ఎన్నుకుంటారు. కానీ పోటీ చేస్తున్న అభ్యర్థి ఎటువంటి వాడు అనే విషయాన్ని పరిశీలించకుండా, ఎవరికో ఒకరికి ఓటు వేయాలి కాబట్టి మన ప్రజలు ఓటు వేస్తున్నారు. ఒకప్పుడు మంచి విలువలు కలిగిన రాజకీయ అభ్యర్థులు పోటీ చేసేవారు; ఇప్పుడు పోటీ చేస్తున్న వారందరూ స్వార్థపరులే. అసలు రాజకీయ పార్టీలు అర్హులైన నైతిక విలువలు కలిగిన అభ్యర్థులను పోటీలో నిలబడుతున్నాయా? లేదు – అని సమాధానం

వచ్చినప్పుడు – పోటీలో ఉన్న వారిలో ఎవరికో ఒకరికి లేదా ఏదో ఒక రాజకీయ పార్టీకి ఓటు వేయడం వల్ల మన ప్రజాస్వామ్యం బలపడుతుందా?

అరాచకాలు, అవినీతి, అన్యాయాలు తగ్గుతాయా?

యధారాజ తథా ప్రజా – అన్నట్టు నాయకులు అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వ సిబ్బంది, వారిని చూసి కాంట్రాక్టర్లు, మరియు ప్రజలు అవినీతికి పాల్పడరా?

మరి ఓటు వేయడం ద్వారా మనం ఉద్ధరిస్తుంది ఏమిటి? ఈ ప్రశ్నలకు జవాబులు లేవు.

కానీ ఉన్నది ఒక మార్గం - అదే నోటా (NOTA) మార్గం. బ్యాలెట్ బాక్స్ లో చివర బటన్ లో కనిపించే ఒకే ఒక మార్గం నేను పై వారికి ఎవరికీ ఓటు వేయను (None of The Above) అని చెప్పే మార్గం.

ఇది పోటీ చేసిన వ్యక్తులు సరైన వారు కాదు అని తెలిపే ఏకైక సాధనం. ఈ ఓట్లు ఎక్కువ ఉంటే రాజకీయ నాయకులు / పార్టీలు తమ తప్పిదాలు తెలుసుకుంటారు.

దీనికి ఓటర్లలో చైతన్యం అవసరం.

**జనవరి 26 – భారతదేశ గణతంత్ర దినోత్సవం:**

భారతదేశ రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన చట్టసభలో ఆమోదం పొంది, 1950 జనవరి 26వ తేదీనుండి అమలులోనికి వచ్చింది. జనవరి 26 తేదీని ఎంచుకోవడానికి చారిత్రకమైన కారణం – 1930 వ సంవత్సరం జనవరి 26న పూర్ణ స్వరాజ్ (టోటల్ ఇండిపెండెన్స్) - పూర్ణ స్వాతంత్ర్య ఆకాంక్షను వ్యక్తం చేస్తూ స్వాతంత్ర దినాన్ని జరుపుకోవాలని భారత కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసి, ప్రజలకు పిలుపునిచ్చింది. దేశ వ్యాప్తంగా పలు పట్టణాలు, పల్లెల్లో క్రమశిక్షణతో ఆరోజున స్వాతంత్ర్యేచ్చ వ్యక్తం చేస్తూ స్వాతంత్ర్య దినాన్ని జరుపుకున్నారు.

**జనవరి 30 – అమరవీరుల సంస్మరణ దినోత్సవం:**

జాతిపిత మహాత్మా గాంధీ వర్థంతి అయిన జనవరి 30వ తేదిని అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటాము. అహింసాయుతంగా భారతదేశ స్వాతంత్ర పోరాటాన్ని నడిపి మన దేశానికి స్వాతంత్రం సాధించిన ప్రధాన వ్యక్తి మహాత్మా గాంధీ. ఆయనకు నివాళులు అర్పిస్తూ, స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ జరుపుకొనే దినమే అమర వీరుల సంస్మరణ దినోత్సవం.

బంధువులందరికీ జనవరి మాసపు, ముఖ్యంగా సంక్రాంతి శుభాకాంక్షలుతో,

*మీ ఆత్మీయ బంధువు,*
*అనంత ప్రసాద్ డొంకాడ*
*ఫోన్: 99 63 43 67 16*
*apdonkada@gmail.com*

## కృతజ్ఞతలు, ధన్యవాదములు – వీటి మధ్య తేడా

కృతజ్ఞతలు, ధన్యవాదములు - ఈ రెండు పదాల మధ్య అర్థంలో గల తేడా ఏమిటి?

1. కృతం అంటే చేసినది. జ్ఞ అంటే తెలిసిన. కృతజ్ఞత అంటే చేసిన సహాయం మరచిపోకుండ ఉండడం. నేను నీవు చేసినది మరచిపోను – అని చెప్పడంలో "కృతజ్ఞుణ్ణి" అంటాము. కేవలం జ్ఞాపకం పెట్టుకుంటే సరిపోదు.

ఏదీ ఊరికే తీసుకోగూడదు – ఋణపడిపోతాము.

అది తీరడానికి మళ్ళీ మళ్ళీ పుట్టాలి.

కాబట్టి వీలైనపుడు దానికి బదులు ఎంత ఇవ్వాలో అప్పటి మన స్థితిని బట్టి మనస్సాక్ష్యంతో తెలుసుకొని – తీర్చేసి పోవాలి. వీలుకానపుడు "చచ్చి నీ కడుపున పుడ్తాను" అంటాం గదా! నీ కొడుకై నీకు సేవ చేసి నా వెనకటి బాకీ తీర్చేస్తాను – అని చెప్పడం. ఋణం ఏ జన్మకైనా తీర్చవలసినదే.

విదుర సహాయంతో లక్కయింటి చావు తప్పించుకొని పాండవులు ఏకచక్రపురంలో తల్లితోపాటు ఒక బ్రాహ్మణుడి ఆశ్రయంలో బ్రాహ్మణ రూపాలలో ఉంటారు.

బకాసురుడికి ఆహారంగా ఆయన ఎవరో ఒకరిని ఆనాడు పంపాలి. వాళ్లు ధర్మికంగా ఆలోచిస్తూ ఉంటారు. చివరికి ఆ విప్రుడే తాను ఆహారం కావడానికి నిశ్చయించుకొంటాడు. ఆ విషయాలన్నీ వింటున్న కుంతీదేవి వీళ్ళు మాకు ఆశ్రయం ఇచ్చారు, ఈ ఋణం ఎట్ల తీర్చుకుందామా అని ఆలోచిస్తూ ఉంటాను. ఇన్నాళ్ళకు అవకాశం వచ్చింది... అనుకొని ఆ బ్రాహ్మణునికి నచ్చజెబుతుంది. "మా అబ్బాయిని పంపుతాను. మీరు నిశ్చింతగా ఉండండి" అని. (అప్పుడు కొడుకులెవరూ అక్కడ లేరు).

ధర్మరాజు వస్తాడు. "నీకు భీముడు వదలుకో దగిన వాడుగా అనిపించాడా?" అని ధర్మ చర్చ చేయబోగా ఆమె వీడు చిన్నబిడ్డగా ఉండగా అడవిలో సింహం తరుముకొన్నది. వీడు ఒడినుంచి జారి పడి రాళ్ళు పిండి అయ్యాయి. అపుడు అశరీర వాక్కు వినిపించింది "ఇతడు కౌరవ వినాశం చేస్తాడు" అని. కాబట్టి వీడు ఆ బకుడి పీడ విరగడ చేస్తాడని తెలిసి పంపుతున్నాను అని చెప్పింది.. ఇదీ కృతజ్ఞత అంటే.

(అయినా ఏ తల్లి ఇంత ధైర్యం చేస్తుంది.)

2. నీవు చేసిన సహాయం వల్ల నా కష్టాలు తీరిపోయాయి. నా జన్మ సార్థకమైంది అనడంలో... ధన్యవాదములు అంటాము.

రెండిటికీ తేడా ఉంది గదా!

*సేకరణ -జె .వి.చంద్రబాబు*

# ఆలంబన క్షేత్రం

## పుట్టినరోజు న బధిరులకు చేయూత

శ్రీ పొట్నూరు ఉదయ్ భాస్కర్ దంపతుల కుమార్తె, చి సింధూర పుట్టినరోజు సందర్బంగా వారి నాన్నమ్మ తాతయ్య లు (శ్రీమతి నిర్మల, మూర్తి పట్నాయక్ ) కేర్ అండ్ లవ్ చిల్డ్రన్ సొసైటీ లో బధిరులైన చిన్నారులకు, నిత్యావసర వస్తువులు అందజేశారు.

ఈ కార్యక్రమం లో జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ గొడబ ప్రభాకర్ దాస్, ప్రధాన కార్యదర్శి శ్రీ బలివాడ హరిబాబు, ఉపాధ్యక్షులుశ్రీ మూర్తి పట్నాయక్, కంచరపాలెం నాయకులు శ్రీ శివాజీ పట్నాయక్, శ్రీ గంట్రేటి సత్యా రావు పాల్గొన్నారు.

## దివ్యాంగుల దీపోత్సవం

శ్రీమతి కీర్తి పట్నాయక్ ద్వారా దివ్యంగుల దీపోత్సవం సందర్భంగా విజయనగరం జిల్లా లో దివ్యంగులకు బియ్యం బస్తాలు, చీరలు పంపిణీ చేయడం జరిగింది.



## ట్రై సైకిల్ మంజూరు

శ్రీకాకుళం రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి. జగన్మోహన్రావు గారి సూచనలు మేరకు శ్రీకాకుళం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బలివాడ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ వికలాంగుల శాఖ నుండి శ్రీకాకుళం ఎలిసిపురం పరిధి కాపరస్తులు శ్రీ వాడాడ వైకుంఠ రావు కి ట్రై సైకిల్ మంజూరు చేసి ఇప్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు శ్రీ సోమ సుందరం గారు, శ్రీ టీఎస్ ప్రసాద్ గారు, శ్రీ ఎం ఎస్ ఆర్ ఎస్ ప్రకాష్ రావు గారు, శ్రీ నరసింహమూర్తి చిన్మయి రావు గారు, శ్రీ సోమేసన్ గారు, వికలాంగుల శాఖ సూపరిండెంట్ మరియు సిబ్బంది పాల్గొంటిరి.



## పార్వతీపురం శిష్టకరణ సంఘం వారి ఈవెంట్ నెం. 1

పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురంపట్టణంలోని దంగిడి వీధిలో వీధిలో నివాసముంటున్న మన శిష్టకరణ బంధువు చిలకలపల్లి మహేష్ (నాని) గతంలో లయన్స్ క్లబ్ పాఠశాలలో అటెండరుగా పనిచేస్తూ తనకొచ్చే కొద్దిపాటి జీతంతో ఎలాగో గడిపేవారు. కరోనా సమయంలో వున్న ఆ కొద్దిపాటి ఆసరా కూడా పోయింది. తరువాత తన కాళ్ళమీద తాను నిలబడాలనే ఆలోచనతో రానున్నది క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి సీజన్స్ కాబట్టి రోడ్డు ప్రక్క పోస్టర్స్, పటాలు, గ్రీటింగ్ కార్డ్స్ అమ్ముకుంటానని సహాయం అందించమని కమిటీ వారిని సంప్రదించారు.



దీనికి స్పందిస్తూ ఈరోజు జరిగిన సమావేశంలో అతనికి రూ. 4000/- అక్షరాలా నాలుగు వేల రూపాయలను సహాయంగా అందజేయడమైనది.

"మనవాళ్లకు మన సాయం" నుండి రూ.2500/- లను అందించగా మన జయబాబు (బెలగాం జయప్రకాష్ నారాయణ్) రూ.1500/- తన సాయంగా అందించారు.

## శ్రీ ఉమాశంకర్ గారిచే 120 గంటల ఉచిత వైద్య శిబిరము

విజయవాడ శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో 15-12-2022 నుండి 19-12-2022 వరకు (నిరంతరంగా 120 గంటలు) భవానీ మాళ దీక్ష, విరమణ కార్యక్రమం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు, మరియు భక్తులు భవానీలకు ఉచిత ప్రసాదం పంపిణీ చేసినందుకు శ్రీ గుమ్మా ఉమాశంకరరావు పట్నాయక్‌కు అభినందనలు.







## శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్ ఈవెంట్ 17

ప్రియమయిన గ్రూప్ బంధువులందరికి... తేదీ 01 -01 -2023 అనగా ఆదివారం, ఉదయం 10 గంటలకి గరం మసాల ప్యాకెట్స్ వ్యాపార నిమిత్తం అవసరం అయ్యే మిషనరీ ని, సామాగ్రిని విజయనగరం హోల్ సేల్ మార్కెట్ నందు వచ్చిన బంధువుల సమక్షంలో కొనుగోలు చేసి వాటి తాలూకా ప్రతి బిల్ గ్రూప్ నందు పొందు పరుస్తాము అనంతరం అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకి శ్రీమతి కుప్పిలి పార్వతి గారికి బందువుల సమక్షంలో సేవా మూర్తుల పేర్లు చదివి సామాగ్రిని మరియు మిగిలిన సహాయ నిధి (సామాగ్రి కొనగా మిగిలిన సహాయ నిధి) అందజేసే మహోత్తర సహాయ కార్యక్రమానికి అనగా ఐటమ్స్ కొనే దగ్గరికి గాని లేదా సహాయ నిది ని అందజేసే వేడుక దగ్గరికి గాని.అందుబాటులో ఉండే ప్రతి బంధువు రావాలని కోరుకుంటున్నాము.

- ఇట్లు అడ్మిన్స్

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

విజయనగరం పట్టణంలో బృందావనం అపార్ట్మెంట్స్ లో అపార్ట్మెంట్ అధ్యక్షులు ఎంపీ జి ఈశ్వరరావు, కార్యదర్శి ఎస్. కె. మ్. భాష ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంను స్వామి కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీజి ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది వరకు పరీక్ష చేయడం జరిగిందని అన్నారు. 50 మంది వరకు కంటి ఆపరేషన్స్ కు, మిగతా వారికి మందులు ఇవ్వడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అపార్మెంట్ కోశాధికారి రామారావు మరియు కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



# ఆలంబన క్షేత్రం

## మానవ సేవ – మాధవ సేవ
## శిష్టకరణ సేవ – స్వచ్ఛమైన సేవ

శిష్టకరణం పరోపకారులు ఇప్పుడు అవసరమైన మరియు పేద సిష్టకరణం కుటుంబాలకు సహాయం మరియు సేవను అందించడంలో సరైన మార్గంలో ఉన్నారు. విశాఖపట్నంలోని శ్రీ పక్కి ఉమామహేశ్వరరావు మరియు హైదరాబాద్‌కు చెందిన శ్రీ అనంత ప్రసాద్ (సిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ – ఇప్పటి వరకు 16 ఈవెంట్‌లు చేసారు) వంటి వ్యక్తులకు ధన్యవాదాలు. విశాఖపట్నంకు చెందిన కీర్తి పట్నాయక్ (శ్రీదేవి విజ్ఞానజ్యోతి పారిష్కర్ ఛారిటబుల్ ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలు చేసారు), శ్రీమతి. కాకినాడకు చెందిన సంజుక్తా పట్నాయక్ (సిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్‌కి చెందినవారు ఇప్పటి వరకు రెండు ఈవెంట్‌లు చేసారు), విశాఖపట్నంలోని డాక్టర్ కుప్పిలి సురేష్ గారు (ఉచిత వైద్య శిబిరాలకు హాజరవుతున్నారు) మరియు పార్వతీపురం శ్రీ పక్కి రవీంద్రనాథ్ గారు (మనవాళ్ళకు మన సాయం వాట్సాప్ గ్రూప్‌కి చెందినవారు) తదితరులు ఉన్నారు. నిరుపేద కుటుంబాలకు శిష్టకరణం సేవ. ఈ సమూహాలు మరియు యూనిట్లు మా మధ్యస్థ లేదా మితవాద శిష్టకరణం వ్యక్తులచే నిర్వహించబడుతున్నప్పటికీ, చాలా మంది మధ్యస్థ ధనవంతుల నుండి మిక్కిలి ధనవంతుల వరకు ఈ కార్యకలాపాలలో పాల్గొనడం లేదని గమనించవచ్చు, ఇది తమ కప్పు టీ కాదు. భవిష్యత్తులో వారిలో కొందరు కూడా శిష్టకరణం స్వయం సహాయక సామాజిక సేవ యొక్క ఈ వాహినిలో చేరవచ్చని నేను ఆశిస్తున్నాను.

శిష్టకరణం సభ్యులందరికీ అభ్యర్థన - దయచేసి మీరు మీ వద్దకు వచ్చే నిరుపేదలు మరియు పేద వారి పేర్లను సూచించండి, తద్వారా వారికి వ్యక్తిగత విచారణ తర్వాత పై సమూహాల ద్వారా కొంత సహాయం అందించబడుతుంది.

*-సదాశివుని లక్ష్మణరావు*

## ట్రస్ట్ కు ఐఎస్ వో సర్టిఫికేషన్

16-12-2022 నాడు విశాఖపట్నంలోని శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ ఛారిటబుల్ ట్రస్ట్ (రెజిడ్ 47/2010) కోసం ఐఎస్ఓ 9001-2015 సర్టిఫికేషన్ పొందినందుకు శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ ను "లేఖ" అభినందనలు.


Certificate

This is to Certify that

SRIDEVI VIGNANA JYOTHI PARISHAKAR CHARITABLE TRUST (Regd No. - 47/2010)

D. No 39-7-50, Kanaka Mahalakshmi Co-Operative Bank, Bank Street, Muralinagar, Visakhapatnam-530007, Andhra Pradesh, India

has been found in Compliance with requirements of

Quality Management System

ISO 9001:2015

for the following scope:

VARIOUS TYPE OF SOCIAL WELFARE ACTIVITIES, TRAINING IN TAILORING AND EMBROIDERY, POOR CHILDREN AND POOR ORPHANED ELDERLY PERSONS TAKE CARE.

Certificate No. : QMS/0C249/1222

Original Certificate Date : 16-December-2022

Issue Date : 16-December-2022

Expiry Date : 15-December-2025

Quality Control Certification


# 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN

PHARMACEUTICALS

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట —ఏ.ఐ.ఎస్.కే.ఏ.

## ఏ.ఐ.ఎస్.కే.ఏ. 2వ వర్చువల్ మీటింగ్ జరిగింది

ఏ.ఐ.ఎస్.కే.ఏ. 2వ వర్చువల్ సమావేశం 25/12/2022, ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఏ.ఐ.ఎస్.కే.ఏ. యొక్క ఎన్నికైన అధ్యక్షుడు శ్రీ డబ్బిరు కృష్ణారావు శిష్టకరణం ద్వారా జరిగింది. వివిధ రాష్ట్రాల నుండి ఎన్నికైన 63 మంది సభ్యులలో, 36 మంది సభ్యులు భారతదేశం మరియు విదేశాల నుండి చురుకుగా పాల్గొన్నారు. అఖిల భారత శిష్టకరణం సంఘం అధ్యక్షుడు ఎంపిక చేసిన జట్టు సభ్యులను శ్రీ డివిఆర్ మూర్తి ప్రకటించారు. దేశవ్యాప్తంగా అడ్వైజరీ బోర్డు సభ్యులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ప్రచార కార్యదర్శులు, ఈసీ సభ్యుల పేర్లను ప్రకటించడంతో పాటు ఆల్ ఇండియా మ్యారేజ్ బ్యూరో కమిటీని కూడా ప్రకటించారు. ఇంకా, అతను శ్రీ ఎ.వి. నాగార్జున, S/o శ్రీ దివంగత A.V. అప్పటి కార్యదర్శిగా, సంఘానికి మహానేతగా ఉన్న జగన్నాధరావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ జి. ఉమామహేశ్వరరావు కోశాధికారిగా ప్రకటించారు. మొత్తం 63 మంది సభ్యులు వివిధ బాధ్యతల కోసం నియమించబడ్డారు. మన సంఘాన్ని ఉద్ధరించడానికి సభ్యులందరూ ముందుకు వచ్చి వారి సూచనలను పంచుకోవాలని అధ్యక్షుడు స్వాగతించారు. సభ్యులందరూ ఐస్కాతో కలిసి పనిచేయడానికి తమ సంతోషాన్ని, సుముఖతను వ్యక్తం చేశారు.

వైస్ ప్రెసిడెంట్ (ఏ.ఐ.ఎస్.కే.ఏ.) గా నియమితులైన శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు శ్రీ డి.వి. కృష్ణారావు తన రాజకీయ మద్దతుతో ఓబీసీని పొందేందుకు కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా, కుటుంబాలు ఉన్న 63 మంది సభ్యులను, అంటే 126 మంది సభ్యులను భౌతిక సమావేశానికి ఆహ్వానించాలని కూడా ఆయన సూచించారు. ఏ.ఐ.ఎస్.కే.ఏ. సభ్యులను కుటుంబాలతో ఆహ్వానించే ప్రతిపాదనలను అధ్యక్షుడు ఏ.ఐ.ఎస్.కే.ఏ. ఆమోదించారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్న వైస్ ప్రెసిడెంట్‌గా నియమించబడిన డాక్టర్ చౌదరి ప్రసాద్ సమావేశానికి హాజరయ్యారు మరియు సంఘం పట్ల ఆయనకున్న ఆసక్తిని అధ్యక్షుడు అభినందించారు. చట్టాలను రూపొందించి, ప్రతి సభ్యునికి బాధ్యతలు అప్పగించాలని కూడా ఆయన ప్రతిపాదించారు. సమాజాభివృద్ధికి సూచనలు చేస్తూ పదవీకాలం రెండేళ్లు, మూడేళ్లు కాదా అని ప్రశ్నించారు. న్యూఢిల్లీ నుండి వైస్ ప్రెసిడెంట్‌గా నియమించబడిన శ్రీ డి. భరత్ ఈ సమావేశానికి హాజరయ్యారు మరియు O.B.C గురించి ప్రచారం చేయవద్దని సూచించారు మరియు సొసైటీకి బైలాస్ ను రూపొందించాలని సూచించారు. ఏ.ఐ.ఎస్.కే.ఏ. అధ్యక్షుడు శ్రీ డి.భరత్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ కావడం పట్ల శ్రీ డి.వి. కృష్ణారావు సంతోషం వ్యక్తం చేస్తూ త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఇంకా, శ్రీ న్యూఢిల్లీలో D. భరత్. OBC సమావేశాల కోసం అందించిన సహకారం గురించి వివరించారు. రానున్న కాలంలో ఓబీసీని పొందుతామని అధ్యక్షుడు వివరించారు.

శ్రీ డి.వి. రమణ మూర్తి, ఉపాధ్యక్షులు సభ్యులందరినీ అభినందించారు మరియు వారి విలువైన సూచనలను అభినందించారు. సభ్యులందరూ ప్రెసిడెంట్ ఏ.ఐ.ఎస్.కే.ఏ.ని తన టీమ్ సభ్యులను ఎంపిక చేసినందుకు మెచ్చుకున్నారు, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు మరియు ప్రెసిడెంట్ ఏ.ఐ.ఎస్.కే.ఏ. శ్రీ డి.వి. కృష్ణారావు తో సమాజాభివృద్ధిలో కలిసి పని చేస్తామని హామీ ఇచ్చారు. అడ్మిన్ సెక్రటరీగా నియమితులైన శ్రీ బార్లి విజయ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. చివరగా, అధ్యక్షుడు ఫిబ్రవరి 11 మరియు 12, 2023 (రెండో శనివారం మరియు ఆదివారం) హైదరాబాద్‌లోని వ్యక్తిగత సమావేశానికి ఏ.ఐ.ఎస్.కే.ఏ. సభ్యులందరినీ కుటుంబాలతో ఆహ్వానించారు.

## ఏ.ఐ.ఎస్.కే.ఏ. కొత్త కార్యవర్గం

| క్ర.సం. | పేరు | హోదా | రాష్ట్రం |
|---|---|---|---|
| 1 | శ్రీ. డి.వి.కృష్ణారావు | అధ్యక్షులు | తెలంగాణ |
| 2 | శ్రీ. పి.ఉమా మహేశ్వరరావు | ఉపాధ్యక్షులు | ఆంధ్రప్రదేశ్ |
| 3 | శ్రీ. డి.వి.రమణ మూర్తి | ఉపాధ్యక్షులు | తెలంగాణ |
| 4 | శ్రీమతి సేతుమహంతి సీతా లక్ష్మి | ఉపాధ్యక్షులు | ఒడిషా |
| 5 | శ్రీ. డి.ఎస్.భరత్ కుమార్ | ఉపాధ్యక్షులు | న్యూఢిల్లీ |
| 6 | శ్రీ. డా. చౌదరి ప్రసాద్ | ఉపాధ్యక్షులు | కర్ణాటక |
| 7 | శ్రీ. వి.మోహనరావు | ఉపాధ్యక్షులు | ఉత్తర ప్రదేశ్ |
| 8 | శ్రీ. బి.రమేష్ పట్నాయక్ | ఉపాధ్యక్షులు | ఛత్తీస్‌గఢ్ |
| 9 | శ్రీమతి రాజకుమారి పాత్రో | ఉపాధ్యక్షులు | ఛత్తీస్‌గఢ్ |
| 10 | శ్రీ. వి.ఉమామహేశ్వరరావు | ఉపాధ్యక్షులు | పశ్చిమ బెంగాల్ |
| 11 | శ్రీ. దశమంతురావు సుధీర్ | ఉపాధ్యక్షులు | హర్యానా |
| 12 | శ్రీ. డి. కృష్ణ కుమార్ | ఉపాధ్యక్షులు | మహారాష్ట్ర |
| 13 | శ్రీమతి వందన ఆదివిష్ణు | ఉపాధ్యక్షులు | తమిళనాడు |
| 14 | శ్రీ. ఎం.శ్రీనివాస్ పట్నాయక్ | ఉపాధ్యక్షులు | జార్ఖండ్ |
| 15 | శ్రీ. ఎ.వి.నాగార్జున | ప్రధాన కార్యదర్శి | ఆంధ్రప్రదేశ్ |
| 16 | శ్రీ. బి.వుయ్ కుమార్ | వ్యవహారిక కార్యదర్శి | తెలంగాణ |
| 17 | శ్రీ. జి. ఉమాశంకర్ పట్నాయక్ | కోశాధికారి | ఆంధ్రప్రదేశ్ |
| 18 | శ్రీమతి కూరడ పావని | కార్యదర్శి | ఆంధ్రప్రదేశ్ |
| 19 | శ్రీ. రమేష్ పట్నాయక్ | కార్యదర్శి | మహారాష్ట్ర |
| 20 | శ్రీ. డబ్బిరు ప్రభాకర్ పట్నాయక్ | కార్యదర్శి | ఢిల్లీ |
| 21 | శ్రీ. చి.శ్రీనిబాస పట్టానాయక్ | కార్యదర్శి | ఉత్తర ప్రదేశ్ |
| 22 | శ్రీ. మందకురిటి గోపాలరావు | కార్యదర్శి | ఒడిషా |
| 23 | శ్రీ. శ్రవణ్ కుమార్ పట్నాయక్ | కార్యదర్శి | తమిళనాడు |
| 24 | శ్రీ. ఆర్.రాంజీ పట్నాయక్ | కార్యదర్శి | కర్ణాటక |
| 25 | శ్రీ. బి.నరేందర్ పట్నాయక్ | కార్యదర్శి | జార్ఖండ్ |
| 26 | శ్రీ. బి.శ్రీనివాసరావు | కార్యదర్శి | పశ్చిమ బెంగాల్ |
| 27 | శ్రీమతి బి.సుజాత | కార్యదర్శి | మధ్యప్రదేశ్ |
| 28 | శ్రీ. ఎం.పి.గౌరీశ్వరరావు | సంయుక్త కార్యదర్శి | ఆంధ్రప్రదేశ్ |
| 29 | శ్రీ. వి.నాగభూషణరావు | సంయుక్త కార్యదర్శి | తెలంగాణ |
| 30 | శ్రీ. ఇప్పిలి రమేష్ | సంయుక్త కార్యదర్శి | హర్యానా |
| 31 | శ్రీ. ఎల్.మహేశ్వర్ పట్నాయక్ | సంయుక్త కార్యదర్శి | ఛత్తీస్‌గఢ్ |
| 32 | శ్రీ. నందిగాం వెంకట రమణారావు | సంయుక్త కార్యదర్శి | పశ్చిమ బెంగాల్ |
| 33 | శ్రీ. పి.శ్రీనివాసరావు | సంయుక్త కార్యదర్శి | మహారాష్ట్ర |
| 34 | శ్రీ. దశమంత్రి నరేష్ కుమార్ | నిర్వాహక కార్యదర్శి | తెలంగాణ |
| 35 | శ్రీ. బెహరా నాగభూషణరావు | నిర్వాహక కార్యదర్శి | ఆంధ్రప్రదేశ్ |
| 36 | శ్రీ. ఎస్.బాబు రావు | నిర్వాహక కార్యదర్శి | ఆంధ్రప్రదేశ్ |
| 37 | శ్రీ. ఆర్.భీమా రావు | నిర్వాహక కార్యదర్శి | ఉత్తర ప్రదేశ్ |
| 38 | శ్రీ. బి.విజయ్ శంకర్ | నిర్వాహక కార్యదర్శి | జార్ఖండ్ |
| 39 | శ్రీ. లంబూరి శ్రీనివాస్ | నిర్వాహక కార్యదర్శి | ఛత్తీస్‌గఢ్ |
| 40 | శ్రీ. సదాశివుని వెంకటేశ్వరరావు | ప్రచార కార్యదర్శి | ఆంధ్రప్రదేశ్ |
| 41 | శ్రీ. రఘు | ప్రచార కార్యదర్శి | తెలంగాణ |
| 42 | శ్రీ. బి.శ్రీనివాస్ పట్నాయక్ | ప్రచార కార్యదర్శి | ఆంధ్రప్రదేశ్ |
| 43 | శ్రీమతి ఎస్.వి.లక్ష్మి | ఈ.సీ. సభ్యులు | తెలంగాణ |
| 44 | శ్రీ. ఉరిటి సంతోష్ కుమార్ | ఈ.సీ. సభ్యులు | కర్ణాటక |
| 45 | శ్రీ. పీ.వీ.ఎస్.కృష్ణారావు | ఈ.సీ. సభ్యులు | ఆంధ్రప్రదేశ్ |
| 46 | శ్రీమతి ఎ.భాగ్యశ్రీ | ఈ.సీ. సభ్యులు | ఒడిషా |
| 47 | శ్రీ. చి.శ్రీనివాస్ | ఈ.సీ. సభ్యులు | గోవా |
| 48 | శ్రీ. సంతోష్ కుమార్ పట్నాయక్ | ఈ.సీ. సభ్యులు | అస్సాం |
| 49 | శ్రీ. యు.జె.ఎం.రావు | ముఖ్య సలహాదారు | ఆంధ్రప్రదేశ్ |
| 50 | శ్రీమతి అగురి లేలా కుమారి | ప్రధాన సలహాదారు | ఆంధ్రప్రదేశ్ |
| 51 | శ్రీ. రఘుపాత్రుని భీమారావు | ప్రధాన సలహాదారు | ఒడిషా |
| 52 | శ్రీ. ఏ.ఆర్.కే.రావు | సీనియర్ సలహాదారు | తెలంగాణ |
| 53 | శ్రీ. దండుమహంతి లక్ష్మణరావు | సలహాదారు | ఆంధ్రప్రదేశ్ |
| 54 | శ్రీ. జగుమహంతి సునీల్ కుమార్ పట్నాయక్ | ఆర్థిక సలహాదారు | ఆంధ్రప్రదేశ్ |
| 55 | శ్రీ. రామ భార్గవి | ఆర్థిక సలహాదారు | ఆంధ్రప్రదేశ్ |
| 56 | శ్రీ. కోటక్కి సందీప్ | ఆర్థిక సలహాదారు | తెలంగాణ |
| 57 | శ్రీ. మురళీధర్ పట్నాయక్ | న్యాయ సలహాదారు | తెలంగాణ |
| 58 | శ్రీ. సదాశివుని రాంబాబు | న్యాయ సలహాదారు | ఆంధ్రప్రదేశ్ |
| 59 | శ్రీ. వెంకట సత్య కృష్ణ మూర్తి | సలహాదారు | అస్సాం |
| 60 | శ్రీ. బలివాడ హరిబాబు | మ్యారేజ్ బ్యూరో | ఆంధ్రప్రదేశ్ |
| 61 | శ్రీ. డి .ఆర్. పార్థసారధి | మ్యారేజ్ బ్యూరో | తెలంగాణ |
| 62 | శ్రీమతి మంత్రి సంధ్యా రాణి | మ్యారేజ్ బ్యూరో | ఛత్తీస్‌గఢ్ |
| 63 | శ్రీమతి దశమంతురావు అనురాధ | మ్యారేజ్ బ్యూరో | పశ్చిమ బెంగాల్ |

# సౌభ్రాతృత్వ పుట — తెలంగాణ



## కరీంనగర్ లో "శరత్కవి" కి ఘనం గా సన్మానం

"స్వా" ఉపాధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకట రమణమూర్తి (శరత్కవి) గారికి, శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ అధ్యక్షులు శ్రీ దూడపాక శ్రీధర్, ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటేశ్ గార్ల ఆధ్వర్యంలో, కరీంనగర్ ఫిలిం భవన్ లో జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమా అగర్వాల్, ఐఏఎస్ గారిచే శాలువతో, స్వర్ణ కంకణధారణ, సన్మాన పత్రాలు, సంకలన పుస్తకాలు, 2 మెడల్స్, 2 మెమెంటోలు, "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్" వారి గుర్తింపు పత్రంతో ఎందరో ప్రముఖ కవుల కళాకారుల సమక్షంలో వారికి ఘన సన్మానం జరిగింది. "అష్టవిధ నాయికలు, చతుర్విధ నాయికలు" అనే కావ్య అంశాలతో కవిత్వ పోటీలలో గెలుపొందిన కవుల సన్మాన సభ వైభవోపేతంగా నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులు, సహకవులు కూడా ఈ ఆనందంలో పాలుపంచుకున్నారు. "ఆత్మీయ శిష్టకరణ బంధుమిత్రులైన మీ అందరితో ఈ సంతోషాన్ని పంచుకోవడం నా గౌరవాన్ని ఇనుమడింపజేస్తుంది" అని ఆయన అన్నారు. "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి ప్రతిష్ఠాత్మక గుర్తింపు ఈ పోటీల్లో గెలుపొందిన నాకు అరుదైన అవకాశంగా లభించింది" అని తెలిపారు. ఇంకా ఎన్నో గుర్తింపులు పొంది శిష్టకరణ కులానికి పేరుప్రఖ్యాతులు తేవాలని వారిని లేఖ అభినందిస్తోంది.




# సౌభ్రాతృత్వ పుట — ఆంధ్ర ప్రదేశ్



## ఎ. పి. శిష్ట కరణ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత కార్యనిర్వాహక వర్గ సమావేశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణ సంఘం విస్తృత స్థాయి సమావేశం తే 08-01-2022 దీ ఆదివారం ఉదయం10-00 గంటల నుండి సాయంత్రం 4-00 గం. వరకు విశాఖపట్నం జిల్లా శిష్ట కరణ సంఘం కల్యాణ మండపం అల్లిపురం నందు రాష్ట్ర అధ్యక్షులు పెద్దలు శ్రీ యస్. యన్. కె. మహంతి గారి అధ్యక్షతన నిర్వహించడమగును. ఈ సమావేశం నకు ముఖ్య అతిథిగా ఎ. పి. శిష్ట కరణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష శశిధర్ పట్నాయక్ గారు హాజరగుదురు. విశిష్ట అతిథిగా అఖిల భారత శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వర బెనర్జీ గారు మన శిష్ట కరణ కుల పెద్దలు హాజరగుదురు. కావున శిష్ట కరణ కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశమును విజయవంతం చేయ ప్రార్థన...

అజెండా:

1. ప్రార్థన.. సంతాపాలు
2. అధ్యక్షుని తొలి పలుకులు( శ్రీ యస్.యన్.కె. మహంతి గారు)
3. ముఖ్య అతిథి సందేశం (శ్రీమతి కంఠిమహంతి అనూష శశిధర్ పట్నాయక్ గారి సందేశం)
4. విశిష్ట అతిథి సందేశం (శ్రీ వెంకటేశ్వర బెనర్జీ గారి సందేశం)
5. ప్రధాన కార్యదర్శి సమగ్రమైన నివేదిక (ఆరికతోట చంద్రమౌళి గారి అన్ని అంశాలతో కూడిన నివేదిక)
6. ఆర్థిక నివేదిక ( రాష్ట్ర కోశాధికారి శ్రీ బి. వి. యన్. పాత్రో గారి నివేదిక)
7. ఒ.బి.సి.సాధన పై ప్రణాళిక ఢిల్లీ లో గౌరవ మంత్రులు అధికారులను కలిసే అంశంపై రాష్ట్ర వివిధ జిల్లాల బాధ్యులతో పరిపూర్ణమైన చర్చ.
8. కుల పెద్దల సందేశాలు
9. గతం లో రాష్ట్ర సంఘం లో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయుటకు నిర్ణయించిన రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం
10. అధ్యక్షుల వారి అనుమతి తో ఇతరములు
11. అధ్యక్షుని తుది పలుకులు
12. వందన సమర్పన

ఇట్లు

ఆరికతోట చంద్రమౌళి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి,

ఎ. పి. శిష్ట కరణ సంఘం

ముఖ్య గమనిక : మద్యాహ్నం లంచ్ ఏర్పాటు చేయడమైనది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర బాధ్యులు వివిధ జిల్లాల బాధ్యులు సకాలములో సమావేశమునకు హాజరు కాగలరని మనవి.

## జి.వి.ఎల్ దృష్టి కి ఓబీసీ అంశము

ప్రముఖ బీజేపీ స్పోక్స్ మాన్, రాజ్యసభ సభ్యుడు శ్రీ జీవిఎల్ నరసింహా రావు గారిని ప్రముఖ బీజేపీ నాయకులు మన శిష్టకరణ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. గజపతి రావు గారిద్వారా మన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎన్.కె మహంతి, శ్రీ ఆరికతోట చంద్ర మౌళీశ్వర రావు, శ్రీ కె.వెంకటేశ్వర బెనర్జీ మరియు రాష్ట్ర కార్య వర్గ ప్రముఖులు కలసి నరసింహారావు ని గౌరవ పూర్వకముగా దుశ్శాలువతో సత్కరించి శిష్టకరణ కుల పరిస్థితి వివరించి ఎన్.సి.బి.సి న్యూ ఢిల్లీ వారిద్వారా పార్లమెంట్లో ప్రవేశ పెట్టి నేషనల్ బాక్వార్డు క్లాస్స్ అండ్ ఎంపొవరుమెంట్ మినిస్టర్ ద్వారా శిష్టకరణ కులమును నేషనల్ బాక్వార్డు క్లాస్స్ లిస్టులో చేర్పించేందుకు కృషి చేయాలని కోరారు. దానికి ఆయన అనుకూలంగా ప్రతిస్పందించి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ విధముగా కృషి చేస్తున్న మన సంఘ నాయకులను అభినందిస్తున్నాము.

*- శిష్టకరణ సంక్షేమ సంఘం, పాలకొండ*

## యూత్ ఇంటరాక్ట్ మీట్ కి ప్రిపరేటరీ మీట్

విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం ప్రధాన కార్యదర్శి బలివాడ హరిబాబు గారింట్లో సంఘం యువనాయకులు భరత్ వికాస్ నాయకత్వంలో యూత్ ఇంట్రాక్షన్ మీట్ కి ప్రిపరేట్ మీట్ పేరిట ఒక సమావేశం ఏర్పాటు చేసిరి. యువకులకు ప్రోత్సహించే ఒక కార్యక్రమం ఏర్పాటు చేయుటకు సంఘ నాయకులతో ఈ సమావేశం ఏర్పాటు చేసి సలహాలు సూచనలు భరత్ వికాస్ తీసుకున్నారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ రవి శంకర్ పట్నాయక్ (ప్రభుత్వ అధికారి ట్రాన్స్పోర్ట్) తమ సలహాలు సూచనలు తో పాటు సుదీర్ఘంగా ప్రసంగించారు. త్వరలో యూత్ ఇంట్రాక్షన్ మీట్ కార్యక్రమంలో కేరీర్ గైడెన్స్ అందించుటకు ఆయన అంగీకారం తెలిపిరి. ఆయనతోపాటు మరో ముఖ్య కేంద్ర ప్రభుత్వ అధికారి కూడా ఈ కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు.



త్వరలో యూత్ ఇంట్రాక్షన్ మీట్ తేదీస్థలము ప్రకటించబడుతుందని భరత్ వికాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమం కంచరపాలెం సంఘం ఆధ్వర్యంలో జరుగుతుందని తెలియజేశారు.

ఈరోజు ఈ సమావేశంలో సర్వశ్రీ బలివాడ హరిబాబు, రవిశంకర్ పట్నాయక్, బలివాడ శ్రీరామ్ మూర్తి, ఎల్వే మహంతి, దేవి మహంతి, వప్పంగి రమామని, శ్రీధర్, భరత్ వికాస్, బలివాడ సత్య రావు పాల్గొన్నారు. సంఘం తమ సంపూర్ణ కార్యవర్గ మద్దతు తెలియచేశారు.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## అగనంపూడి శిష్టకరణ సంఘం పిక్నిక్

ఉక్కు కర్మాగారంలో పనిచేసే తామంతా ప్రభుత్వం ప్రతిపాదించిన ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని, కేంద్రం ఈ విషయాన్ని గుర్తించి ప్రతిపాదన వెనక్కు తీసుకోవాలని శిష్టకరణ అసోసియేషన్ డిమాండ్ చేసింది. దువ్వాడ కుంచమాంబ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వాలు గుర్తించి అందుకు



అనుగుణంగా నిర్ణయాలుచేయాలనీ కోరారు. సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా అగనంపూడి, లంకెలపాలెం శిష్టకరణ సంఘం పనిచేస్తుందని సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మంత్రి త్రినాథ్‌రావు దశమంతరావు కృష్ణా రావు పట్నాయక్ పేర్కొన్నారు. ప్రతియేటాతాము కార్యక్రమాన్ని నిర్వహించి అనేకమందికి ఆర్థికంగా చేయూతనిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నిత్యవసరాలు పంపిచేశారు. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన తమ సంఘం ద్వారా ప్రతి ఏటా అనేక మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి మహిళలకు కుట్టు మిషన్లు వంటివి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల కో ఆపరేటివ్ స్టోర్స్ లో అత్యధిక మెజారిటీ సాధించిన బలివాడ జగన్నాథరావు, నగేష్ బాబు దంపతులను సత్కరించారు. సంఘ సేవలను ప్రశంసిస్తూ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సన్ మూర్తి విశాఖ జిల్లా అగనంపూడి బ్రాంచ్ అధ్యక్షకార్యదర్శులను దుస్సాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

సమావేశంలో విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ప్రభాకర్ దాస్, శ్రీ బలివాడ హరిబాబు, మహిళా ప్రతినిధి శ్రీమతి కేపావని, సర్వశ్రీ బలివాడ సత్యారావు, మంత్రి జగన్నాదం, శేఖరమంత్రి సత్యనారాయణ, ఉప కార్యదర్శి గోపి, కోశాధికారి కేవీ సత్యనారాయణ, బలివాడ బుచ్చి బాబు, పట్నాయకుని రాజేశ్వర రావు, గోపాల కృష్ణ, శేఖరమంత్రి శ్రీనివాస్, ప్రతినిధులు మూర్తి, శేఖర మంత్రి నరసింహమూర్తి, రాంబాబు, కుప్పిలి సురేష్ తదితరులు పాల్గొన్నారు, స్టీల్ ప్లాంట్ గాజువాక బ్రాంచీలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు సభ్యులు పెద్ద సంఖ్యలోపాల్గొని అగనంపూడి బ్రాంచ్ చేస్తున్నసంక్షేమ కార్యక్రమాల వట్ల కమిటీ సభ్యులను అభినందించారు.

## కోటబొమ్మాళి శిష్టకరణ వనభోజన కార్యక్రమం

కోటబొమ్మాళి శిష్టకరణ వనభోజన కార్యక్రమం... ఆద్యంతం ఆహ్లాదం.

ఉదయం 3 గంటలకు చైతన్య, లిట్టు, అజయ్ శ్రీపురం సంతతో మొదలై బ్యానర్లు కట్టడం నుండి రుబ్బులు ఆడించడం, వంట సామాన్లు రవాణా, అవి ఇవి అన్నీ తామై చేసిన యవకులు. పెద్దలు మన మీద పెట్టిన బాధ్యత ను నూటికి నూరు శాతం నెరవేర్చిన మన యువ సభ్యులు అందరి సహాయ సహకారాలు అద్భుతం. రాష్ట్ర సంఘాలు, జిల్లా సంఘాలు నుండి విచ్చేసిన శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సదాశివుని కృష్ణ గారు, శ్రీకాకుళం జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ డబ్బీరు వాసు గారు, శిష్టకరణ యువత అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ మానపురం సురేషగారు, శ్రీ సదాశివుని రవికుమార్ గారు వంటి గొప్ప వ్యక్తులు రాకతో నేటి కార్యక్రమం శోభాయమానంగా సాగింది. విందు భోజనాలు, వక్తలు ప్రసంగాలు, ఆటలు, పాటలు, డాన్స్ లు తో తోట మొత్తం హోరెత్తిపోయింది. బంధువులు కలయికలు, పెద్దల పలకరింపులు, ఆత్మీయుల ఆత్మీయత తో కరణాలు పిక్నిక్ చాలా బాగా జరిగింది అని కోటబొమ్మాళి మొత్తం చెప్పుకునేలా, సాయంత్రం అరటికాయ బజ్జీలు తో, బహుమతులు ప్రధానం తో ఆద్యంతం పండుగ వాతావరణం సంతరించుకుంది.

ఇంతటి కార్యక్రమాన్ని అవలీలగా చేయడానికి సహకరించిన ఆ జగన్మాత పాదాలకు ప్రాణామాలు అర్పిస్తూ, పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

*- రాజేష్ కుమార్ బెహరా*

*అధ్యక్షుడు, కోటబొమ్మాళి శిష్టకరణ సంఘం*







## నరసన్నపేట పిక్నిక్

11-12-2022ఆదివారం నాడు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పట్టణంలో నరసన్నపేట శిష్టకరణసంఘం వారి ఆధ్వర్యంలో వనభోజనాలు పిక్నిక్ కార్యక్రమం జయప్రదంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు.



# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్

## రూర్కెలా శిష్టకరణ సమాజ్ పిక్నిక్

1-12-2022 ఆదివారంనాడు నదీతీరంలో రూర్కెలాశిష్టకరణసమాజ్ వారి పిక్నిక్ చాలా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. అందరూ చక్కని తెలుగే మాటాడారు..ఈ యూట్యూబ్ వీడియో చూడండి.. నిర్వాహకులకు అభినందనలు. ప్రతీయేటా ఇలాగే పిక్నిక్ లు జరుపుకోవాలని కోరుకుంటున్నాము.










## మూడు సంఘాలచే సత్కారం

శిష్టకరణం లేఖ టీమ్ సభ్యులు & ఛత్తీస్గఢ్ శిష్టకరణం సమాఖ్య అధ్యక్షుడు శ్రీ. మహేష్ నాగుమంత్రి & ప్రధాన కార్యదర్శి శ్రీ. లంబురు శ్రీనివాసులును రాజమండ్రి శిష్టకరణం సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ. రాజమండ్రిలో ఆర్. సాయిబాబా, శ్రీ రవిబాబు మరియు ఇతర సభ్యులు.

అదేవిధంగా, లేఖ సభ్యులు, శ్రీ లంబురు శ్రీనివాస & శ్రీ మహేష్ నాగుమంత్రి రాజమండ్రి కార్యవర్గ సభ్యులు & శ్రీ S.D.V.ప్రసాద్ రావు, సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ & శ్రీ రోషన్ చక్రపాణి, జాయింట్ సెక్రటరీ, సిస్తాకరణం వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్, శాలువాలతో సత్కరించారు.



ఇది వివిధ రాష్ట్ర సంస్థల అద్భుతమైన సమావేశం. ఈ మీట్‌ను నిర్వహించిన లేఖ టీమ్‌కి చెందిన శ్రీ మహేష్ నాగుమంత్రి & లంబురు శ్రీనివాసులు గారికి ధన్యవాదాలు.

## బాలాజీ విద్యా మందిర్‌లో సన్మాన కార్యక్రమం

రాయ్‌పూర్‌లోని శ్రీ బాలాజీ విద్యా మందిర్‌లోని గెలాక్సీ ఆఫ్ స్పోర్ట్స్ అగ్రశ్రేణి క్రీడాకారులు, రాష్ట్ర స్థాయి మీట్‌లలో వివిధ క్రీడలలో పాల్గొనేవారు మరియు ఆమె చేసిన సేవలకు గాను అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి భువనేశ్వరి డిసెంబర్ 9వ తేదీన జరిగిన ఒక కార్యక్రమంలో ఎడిటర్ శ్రీ తివారీ జీ సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చత్తీస్‌గఢ్ వాచ్ ఇన్ చీఫ్ శ్రీ తివారీ.

శ్రీ బి. రమేష్ - పాట్రన్ ఎఎఆర్ గౌరవ అతిథి & ఎఎఆర్ అధ్యక్షుడు శ్రీ జి. స్వామి అధ్యక్షత వహించారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ప్రిన్సిపల్ డాక్టర్ ఫ్రెన్నీ జె.ప్రకాష్ ప్రిన్సిపాల్ ఎస్/ శ్రీ టి శ్రీనివాస్ రెడ్డి, కె.ఎస్.ఆచార్యులు, బి.వి.ఎస్.కుమార్ పాల్గొన్నారు. శ్రీ ఉమేష్ సింగ్ ఠాకూర్ & శ్రీమతి దామిని నాగ్ స్పోర్ట్స్ టీచర్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.





## తెలుగు జనశక్తి అధ్యక్షుడిగా శ్రీ మహేశ్వర్ ఎన్నిక



శిష్టకరణం లేఖ టీమ్ సభ్యుడు & ఛత్తీస్‌గఢ్ శిష్టకరణం సమాఖ్య అధ్యక్షుడు శ్రీ మహేష్ నాగుమంత్రి తెలుగు జన శక్తి ఛత్తీస్‌గఢ్‌కు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 18/12/22న ఎన్నికలు జరిగాయి. లేఖ టీమ్ నుండి హృదయపూర్వక అభినందనలు మరియు అతని అన్ని భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు.

## భిలాయి లో మానాపురం సత్యనారాయణకు సత్కారం



చతిస్గడ్ రాష్ట్రంలోని బిలాయిలో ప్రవాసాంధ్ర ప్రజానాట్యమండలి, ఆదిలీలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18,19,20 తేదీలలో నిర్వహించిన జాతీయ స్థాయి నాటికల పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించినందుకు పాలకొల్లు కళా పరిషత్తు వ్యవస్థాపకుడు మానాపురం సత్యనారాయణ ను సత్కరించారు. ప్రజా గాయకుడు, తెలంగాణ శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న మానాపురం సత్యనారాయణ ను సత్కరించి మెమెంటో అందజేసారు.

## కోటి విష్ణు సహస్రనామ పారాయణం



శ్రీమతి పేరి అరుణ మామ్ ప్రారంభించిన కోటి విష్ణు సహస్రనామ పారాయణంలో తిలక్ భారతి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు..

మేడమ్ సృష్టించిన దివ్య సౌరభాన్ని అనుభవించారు.

# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్



## ఖిలాయ్‌లో ఘంటసాల శత జయంతి వేడుకలు

ఖిలాయ్ చైతన్య వేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ ఘంటసాల గారి శత జయంతి వేడుకలు (గొప్ప గాయకుడు, కవి, దర్శకుని 100వ జన్మదిన వేడుకలు)





ఘంటసాల మాస్టారు యొక్క మొత్తం 52 మధురమైన పాటలు మరియు భగవద్గీత శ్లోకాలు ఈవెంట్‌ను హైలైట్ చేశాయి. రాయ్‌పూర్, ఖిలాయ్, దుర్గ్, రాజ్‌నంద్‌గావ్ నుండి 30 మంది గాయకులు పాల్గొన్నారు. శ్రీమతి

సంధ్యా రాజ్ యాంకర్‌గా వ్యవహరించారు. కార్యక్రమ డైరెక్టర్లు ఖిలాయ్‌కు చెందిన శ్రీమతి లక్ష్మీ నారాయణ్ మరియు రాయ్‌పూర్ నుండి శ్రీ జి. వేణు గోపాల్.

ప్రపంచం నలుమూలల నుండి కళాకారులు పాల్గొన్నారు.

















## పంచ కోటి శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం కు ప్రపంచ రికార్డు సర్టిఫికేట్

శ్రీ బాలాజీ కళ్యాణ మందిర ప్రాంగణం, రాయపూర్లో తే.17.12.22 నుండి ఆంధ్రాఅసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రారంభమై తే.21.12.2022 అపరాహ్ణంకు ఐదుకోట్లు ముప్పది ఆరు లక్షల పద్యాయములు పఠనం పూర్తిచేసి విశ్వరికార్డ్ సృష్టించింది. వేలాదిసంఖ్యలో భక్తులు పాల్గొని ఈ దైవిక బృహత్తర కార్యాన్ని సఫలీకృతం గావించడం విశేషం.

వేలాది మంది భక్తులు పాల్గొని ఈ దివ్య కార్యాన్ని పూర్తి చేయడం విశేషం. తిరుమల తిరుపతి నుండి విచ్చేసిన పండితులు నిర్వహించిన ఈ కార్యక్రమం పూర్ణాహుతితో ముగిసింది. శిష్టకరణ సమాజంనుండి శ్రీ డబ్బీరు ప్రభాకర్, శ్రీ రమేష్ పట్నాయక్, శ్రీ భాస్కర్ పట్నాయక్, శ్రీమతి రాజకుమారి పాత్రో, శ్రీ కొండవలస కృష్ణాపట్నాయక్, శ్రీ సుభాష్ పాత్రో, శ్రీ&శ్రీమతి సంధ్యారాజ్, శ్రీ రోహిత్ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ వారు ఈ అద్భుత కార్యాన్ని ప్రసంశించి ప్రశంసాపత్రాన్ని అందజేసారు.

గుడియారిలోని తిలక్ భారతి స్కూల్‌లోని యువ విద్యార్థులతో సహా అన్ని వర్గాల భక్తులు సాంప్రదాయ దుస్తులలో ఈ మహత్తర కార్యక్రమంలో లో పాల్గొన్నారు. ఈ మెగా ఈవెంట్‌ను ఆంధ్రా అసోసియేషన్ రాబోయే రోజుల్లో రాయ్‌పూర్ గుర్తుండిపోయేలా నిర్వహించారు.

పై చిత్రాలలో గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధితో డబ్బీరు ప్రభాకర్ (శ్వేతవర్ణ దుస్తులలో).















# సౌభ్రాతృత్వ పుట — ఇతర రాష్ట్రాలు

## నాగ్ పూర్ సంఘం సమావేశం

శిష్టకరణం అసోసియేషన్ నాగ్‌పూర్ జిల్లా అనధికారిక కార్యవర్గ సభ్యుల సమావేశం డిసెంబర్ 11'22న సాయంత్రం 5.30 గంటలకు జరిగింది.



## ఢిల్లీ శిష్టకరణంల కలయిక

ఢిల్లీ శిష్టకరణం సంఘం పిక్నిక్ - గెట్ టుగెదర్ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి 130 మంది సభ్యుల హాజరుతో విజయవంతమైంది. పిల్లలు మరియు పెద్దలచే అనేక రకాల ఆటలతో పాటలు మరియు నృత్యాలతో సహా అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందించారు. వివిధ రంగాలకు చెందిన విశిష్ట అతిథులను మహిళలు శాలువాలతో సత్కరించారు. పాల్గొనే మహిళలందరికీ బ్యాంగిల్స్ అందించారు, పిల్లలకు సిప్పర్లు మరియు బాస్కెట్‌బాల్‌లు అందించబడ్డాయి. క్రీడల్లో విజేతలు మరియు రన్నర్లకు ఖరీదైన బహుమతులు అందించారు. ఉత్తమ జంటలకు ఇతర బహుమతులు అందించబడ్డాయి. ఇది భారీ అల్పాహారంతో ప్రారంభమైంది, మరియు కార్యక్రమం పరిచయంతో ప్రారంభమైంది. నాన్ వెజ్‌తో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించబడుతుంది. సాయంత్రం స్నాక్స్, టీ మరియు బహుమతుల పంపిణీతో ముగిసింది.

పాల్గొనే వారందరూ చాలా సంతోషంగా ఉన్నారు మరియు చాలా సంవత్సరాల తర్వాత వారి బంధువులను కలవడానికి కొంతమంది భావోద్వేగానికి గురయ్యారు. పిక్నిక్‌లో ప్రతి ఒక్కరికి చాలా దగ్గరి వారిని కలిసే అవకాశం వచ్చింది, కానీ ఒకరికొకరు తెలియదు.

మిస్టర్ భరత్ మరియు నిర్వాహకులు అద్భుతమైన స్పందనతో చాలా సంతోషంగా ఉన్నారు. గతేడాది 50 మంది హాజరయ్యారు, ఈ ఏడాది 130 మంది. వచ్చే ఏడాది నాటికి మా బలం 200కి చేరుతుందని ఆశిస్తున్నాం.

నిర్వాహకులందరికీ లేఖ అభినందనలు.

## తమిళనాడు, కర్ణాటకలలో డాక్టర్ భీమరావుకు సత్కారం

1) తమిళనాడు స్టేట్ సెంటర్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా చెన్నైలో జరిగిన 37వ ఇంజినీరింగ్ కాంగ్రెస్‌లో డాక్టర్ రఘుపాత్రుని భీమారావును సత్కరించారు.

2) శ్రీ & శ్రీమతి. Dr.రఘుపాత్రుని భీమా రావును PG సెంటర్ మినరల్ ప్రాసెసింగ్, నందిహళ్లి శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కర్ణాటకలో 22 డిసెంబర్ 2022న సత్కరించారు.

లేఖ టీమ్ నుండి అభినందనలు



















# కలం స్నేహితులు

## పలు కార్యక్రమాల్లో కవి శేఖర్

శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొన్ని వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి





గురజాడ వర్ధంతి నాడు విజయనగరం లో మహాకవి గురజాడ కు నివాళులు అర్పించిన శేఖరమంత్రి, ప్రభాకర్ 30-11-2022.



అఖిల భారతీయ సాహిత్య పరిషత్ మరియు సహృదయ సాహితి, విశాఖ ఆధ్వర్యంలో, "గురజాడ కథలు - సామాజిక దృక్పథం" ఆచార్య వెలమల సిమ్మన్న విరచిత గ్రంథావిష్కరణ సభలో, శ్రీ ప్రభాకర్ కు సత్కారం.




గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఏర్పాటు చేసిన మహాకవి గురజాడ 107 వ వర్ధంతి సందర్భంగా విజయనగరం లో జరిగిన సభలో గురజాడ -దేశభక్తి అను విషయము పై ప్రసంగిస్తున్న శ్రీ ప్రభాకర్.



విజయనగరంలో శ్రీ మానాపురం రాజా చంద్రశేఖర్ గారికి ప్రభాకిరణాలు అందిస్తూ, ప్రక్కన గురజాడ మునిమనవడు ప్రసాద్ ఉన్నారు



ప్రముఖ కవి రచయిత సినీకవి మిత్రుడు భువనచంద్ర గారికి నా పుస్తకం ప్రభాకిరణాలు అందజేస్తూ శేఖరమంత్రి ప్రభాకర్

## చిత్ర కవితలు

1) రామేశ్వరం లో శ్రీరామ చంద్రుడు ప్రతిష్ఠించిన శివలింగానికి పూజ చేస్తున్న ఉడుత.

2) పాల బుగ్గల చిన్నోడు, లేలేత దూడ స్నేహం.

3) మనకు సంక్రాంతి సంబరాలు, మూగజీవులకు ప్రాణసంకటాలు.







## పృచ్ఛకుని గా సన్మానం

బాపూజీ కళామందిరంలో జరిగిన శతావధాన సభలో యువ అవధాని చేతులు మీదుగా, పృచ్ఛకునిగా సన్మానం పొందుతున్న శ్రీ కుప్పిలి వెంకట రాజారావు.

వారికి కలం స్నేహితులు, లేఖ అభినందనలు.



## శిష్టకరణ సాహితీకారులకు విన్నపం

మన శిష్టకరణాలలో చాలామంది కవులు, కథారచయితలు, సినీ సంభాషణా రచయితలు, నాటకరచయితలు, బాలలసాహిత్యం, బాలలకు కథలు, మినీకథలు, చిన్నకథలు, పెద్దకథలు, అతిపెద్దకథలు, నవలలు, సీరియల్స్, జోకులు, మినీకవితలు, నానీలు, గజల్స్, దీర్ఘకవితలు, ఖండకావ్యాలు, గేయాలు, ఛందోబద్ధమైన పద్యాలు, సినీ గేయాలు, చిత్రకళ, నఖచిత్రాలు, కార్టూనులు, వైజ్ఞానిక వ్యాసాలు, చారిత్రక వ్యాసాలు, యాత్రా విశేషాలు, విదేశీపర్యటన విశేషాలు, పాఠ్యగ్రంధాలు, పాఠాలు, పుస్తకసమీక్షలు, సినీమా రివ్యూలు, ఇలా ఎన్నో చక్కగా, పాఠకులు మెచ్చే విధంగా రాసేవాళ్ళున్నారు. పూర్వకాలంలో చాలా ఎక్కువమంది ఉండేవారు. వారి పేరుని నిలపడానికి ఇప్పుడుకూడా చాలామంది కొనసాగిస్తున్నారు. ఆ సంప్రదాయం నిరంతరం కొనసాగించండి. మీరందరూ ఏదో ఒకటి రాస్తుండండి. మనలను ప్రోత్సహించే పత్రికాధిపతులెంతోమంది ఉన్నారు. దినపత్రికలు మనవారివి ఉన్నాయి. అయితే వాటికి మనవారెవ్వరూ తమ రచనలు పంపడంలేదు. శిష్టకరణేతర రచయితలవే ఇబ్బడి ముబ్బడిగా పడుతున్నాయి. ఇది ఎంత గర్హణీయం. ఈ ట్రెండుని మనమంతా కలిసిమార్చాలి. మనవారి రచనలు ఎక్కువప్రచురింపబడాలి. (ఉదా: ఈనాడు, ప్రజాశక్తి దినపత్రికలలో మన పార్వతీపురం శిష్టకరణ సాహితీకారులవి ప్రచురింపబడి ప్రశంసలందుకుంటున్నాయి.) అలా మనవారందరూ కనీసం నెలకి ఒకటయినా రాసి పత్రికలకు పంపడానికి ప్రయత్నించండి. ప్రోత్సహించడానికి తపస్వి కళింగ మాసపత్రిక ఉత్తరాంధ్ర వార్తలు, వ్యాసాలు, రచనలు, సమాచారంతో ప్రారంభమవుతోంది. వారుకూడా మనరచనలను ప్రచురిస్తారు. నేడే మీ కలం దులపండి, ఝుళిపించండి. శిష్టకరణ సాహితీ జండా ఎగరనీయండి. ఆల్ ద బెస్టు!

# వ్యవస్థాపక సీమ

## జె.ఎం.ఎస్. ఫౌండేషన్

శ్రీ జెన్నుమహంతి శ్రీనివాస్:

JMS పరిణామం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు & ఫ్యాషన్ డిజైనర్

స్థానం: హైదర్‌షాకోట్, గండిపేట్, రాజేంద్ర నగర్, రంగారెడ్డి, తెలంగాణ.

జననం మరియు తల్లిదండ్రులు: ఆయన గుంటూరు జిల్లా రేపల్లెలో జన్మించారు. శ్రీ హర గోపాల రావు మరియు శ్రీమతి. కృష్ణవేణి గారు ఆయన తల్లిదండ్రులు.

వృత్తి:



శ్రీ శ్రీనివాస్ గారు విజయవాడలోని 'పాపులేషన్ షూ మార్ట్'లో పనిచేశారు. రెపల్లె, గుంటూరు, విజయవాడలో రెండేళ్ళు ఉద్యోగం కూడా చేసారు. ఆ తర్వాత 2011లో హైదరాబాద్‌కు మారి 'కస్తూర్‌బాగ్ ట్రస్ట్'లో ఉద్యోగంలో చేరి ఐదేళ్లు పనిచేశాడు. 2016లో శ్రీ శ్రీనివాస్ గారు తన సొంత వ్యాపారాన్ని 'వరలక్ష్మి ట్రైనింగ్ సెంటర్' ప్రారంభించారు.

JMS పరిణామం ఫౌండేషన్ మరియు దాని లక్ష్యాలు:

శ్రీ శ్రీనివాస్ గారు స్వయం ఉపాధి శిక్షణా కేంద్రం అయిన JMS పరిణామం ఫౌండేషన్ (JMS ఫ్యాషన్ డిజైనింగ్ మరియు బొటిక్)ని స్థాపించారు. JMS ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం "మహిళలు తమ కాళ్ళపై నిలబడటం మరియు స్వయం ఉపాధి పొందడం". ఫ్యాషన్ డిజైనింగ్‌లో తన చుట్టూ ఉన్న చాలా మందికి శిక్షణ ఇస్తూ గత 11 సంవత్సరాలుగా ఫౌండేషన్‌ను నడుపుతున్నారు.

JMS ఫౌండేషన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఇంచార్జి శ్రీ మల్లారెడ్డి గారు వచ్చారు. ప్రారంభోత్సవం




అనంతరం శ్రీ శ్రీనివాస్ గారు శ్రీ మల్లారెడ్డిగారిని సత్కరించారు.

JMS పరిణామం ఫౌండేషన్ మహిళలకు టైలరింగ్, కొవ్వొత్తుల తయారీ, జనపనార సంచుల తయారీపై శిక్షణ ఇస్తుంది. ఫౌండేషన్‌లో 500 మందికి పైగా శిక్షణ పొందారు మరియు బదులుగా వారు భౌతిక ప్రయోజనం కోసం కొంత మొత్తాన్ని తీసుకుంటారు. మొయినాబాద్, శంకర్ పల్లి, కనక మామిడి వంటి సుదూర ప్రాంతాల నుంచి కూడా ఫౌండేషన్ కు ఉన్న ఆదరణ తెలుసుకుని శిక్షణ కోసం వస్తుంటారు. జేఎంఎస్ పరిణామ్ ఫౌండేషన్‌లో శిక్షణ పొందిన వారు సొంతంగా బోటిక్‌లను కూడా ఏర్పాటు చేసుకున్నారు.

శ్రీ శ్రీనివాస్ గారు WEAMD గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇది లాభాపేక్ష లేని సంస్థ అయిన MSME డెవలప్‌మెంట్ కోసం మహిళా పారిశ్రామికవేత్తల సంఘం (WEAMD). WEAMD అనేది ఇప్పటికే ఉన్న మహిళా పారిశ్రామికవేత్తలు వారి పురోగతి కోసం వారి వ్యవస్థాపక ప్రయత్నాలలో మార్పు కోసం ఒక వేదిక.

శ్రీ శ్రీనివాస్ గారి కుటుంబ స్నేహితురాలైన శ్రీమతి గుత్తా జోష్న గారు MSME డెవలప్‌మెంట్ కోసం మహిళా పారిశ్రామికవేత్తల





సంఘం (WEAMD) సభ్యురాలు. మహిళా సాధికారత కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి ఆమె.

భవిష్యత్ ప్రణాళిక:

శ్రీ శ్రీనివాస్ గారు అధికారికంగా రాజకీయాల్లోకి రాలేదు కానీ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో పని చేసేవారు. బిజెపి సిద్ధాంతం మరియు దాని తత్వానికి కట్టుబడి ఉండటం ద్వారా ఆయన ఆకర్షితుడైనారు. ఈరోజుల్లో రాజకీయాల్లో జరుగుతున్న కుంభకోణాలు, ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను చూసి.. బీజేపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి ఈ అవకతవకలను రూపుమాపాలని నిర్ణయించుకున్నారు.

ఆసక్తికరమైన నిజాలు:

శ్రీనివాస్ గారి దంపతులను సన్‌షైన్ ఆసుపత్రి యాజమాన్యం సన్మానించింది.

ఎల్డర్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (ECIF) నుండి "సేవా రత్న అవార్డు-2021"ని శ్రీ శ్రీనివాస్ గారు అందుకున్నారు.

## శ్రీ దీక్ష లాబరేటరీ ప్రారంభం

శ్రీ కుప్పిలి మన్మధరావు, శ్రీ దీక్షాలేబొరేటరీ శ్రీకాకుళం జిల్లా పి యస్ కాలనీ, జీరో లైన్, గుజరాతీపేట లో స్థాపించారు. వీరికి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేద్దాం




## రోమన్ ఐలాండ్ ప్రారంభోత్సవం

శ్రీ పట్నాయకుని రోహిత్ నూతన వ్యాపారసంస్థ రోమన్ ఐలాండ్ (క్లోథింగ్, ఫుట్ వేర్ అండ్ యాక్సరీస్ ) శ్రీకాకుళంజిల్లా కేంద్రం, శ్రీకాకుళంపట్టణంలో పాలకొండరోడ్డు, సౌందర్య షాపీ పక్కన ముఖ్యఅతిథులు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపసభాపతి శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి గారిచే ఘనంగా ప్రారంభించడం జరిగినది. శ్రీ ధర్మాన రామ్ మనోహర్, యూత్ ప్రెసిడెంట్, వైయస్సార్ సిపి మరియు ప్రథమకొనుగోలుదారుగా శ్రీ అంధవరపు సూరిబాబు ఆత్మీయఅతిథులుగా హాజరయి వారి శుభాకాంక్షలందజేశారు. మన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు తదితరులు హాజరయి పూలగుచ్ఛం అందజేసి యజమానిని వారి సిబ్బందిని సత్కరించారు. తదుపరి ముహుర్తానికి వస్తువులు కొనుగోలుచేశారు.




ఈ కార్యక్రమం జయప్రదంగా జరగాలని, వ్యాపారరంగంలో చి. రోహిత్ దినదినాభివృద్ధి సాధించాలని లేఖ శుభాకాంక్షలు.

## ఫోటో స్టూడియో ప్రారంభం

విశాఖపట్నం కంచరపాలెం వాస్తవ్యులు, చి. గర్భాం ప్రేమ్ నాగసాయి (విశాఖ శిష్ట కరణ సేవా సంఘం కంచర పాలెం గౌరవాధ్యక్షులు కీ.శే. శ్రీ శేఖరమంత్రి రమణయ్య గారి మనమడు) ప్రొమా ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ స్టూడియోను పెందుర్తి సెంటర్ లో ఇటీవల ప్రారంభించడం జరిగినది. (ఫోన్ నెం 6281795927 7396037262). వీరికి అభినందనలు తెలియజేద్దాం. వీరి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని శుభాకాంక్షలు, శుభాశీస్సులు తెలుపుదాం.



# వివాహ వేదిక



వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | లత |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | ఎల్.కె.పట్నాయక్ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 6-Mar-1995 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5' 1" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి బిర్లా కాలేజ్, కళ్యాణ్, మహారాష్ట్ర |
| పనిచేసే స్థలం | మహారాష్ట్ర |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | శిష్టకరణం సమాజం నుండి మాత్రమే |

| | |
|---|---|
| పేరు | ప్రజ్ఞ |
| ఇంటిపేరు | రఘుపాత్రుని |
| తండ్రి పేరు | ఆర్.జగదీశ్వరరావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 8-Jul-1994 |
| నక్షత్రం | ఆరుద్ర |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BDS |
| ప్రాధాన్యత | ప్రభుత్వ ఉద్యోగం, ఏదైనా |

| | |
|---|---|
| పేరు | సాహిత్య ప్రణీత |
| ఇంటిపేరు | సారయవలస |
| తండ్రి పేరు | ఎస్.వి.ఎల్ మనోహరరావు |
| గోత్రం | కణ్వ |
| పుట్టిన తేది | 29-Sep-1997 |
| నక్షత్రం | పూర్వ ఫల్గుణి / పుబ్బ |
| ఎత్తు | 5' |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | డిగ్రీ పైన, హైదరాబాద్, ఉద్యోగం మాత్రమే |



| | |
|---|---|
| పేరు | జితేంద్ర కుమార్ పట్నాయక్ |
| ఇంటిపేరు | డప్పిరు |
| తండ్రి పేరు | గౌరీశంకర్ పట్నాయక్ |
| గోత్రం | కణ్వ |
| పుట్టిన తేది | 4-Oct-1984 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5' 3" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి విస్టీన్ |
| పనిచేసే స్థలం | చెన్నై |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | ఏదైనా డిగ్రీ, 5'.3" లోపు, <8 ఏళ్ళ వ్యత్యాసం |

| | |
|---|---|
| పేరు | శ్రీరామ్ నరేంద్ర |
| ఇంటిపేరు | మనాపురం |
| తండ్రి పేరు | ఎం.చంద్రశేఖర్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 4-Mar-1994 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి టెక్-మహీంద్ర |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | BTECH, ఉద్యోగి, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | రవితేజ |
| ఇంటిపేరు | కల్లెపల్లి |
| తండ్రి పేరు | కె.సూర్యనారాయణమూర్తి |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 3-Apr-1996 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఒరాకిల్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | 2024+ తర్వాత వివాహం చేసుకోవాలనుకున్నవారు |

| | |
|---|---|
| పేరు | సుధీర్ కుమార్ |
| ఇంటిపేరు | చౌదరి |
| తండ్రి పేరు | సి.నాగభూషణరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 5-Jun-1991 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5' 9" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రభుత్వం. సేవ కాగ్నిజెంట్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఫెయిర్, జాతకాలు కుదరాలి, BTECH |

| | |
|---|---|
| పేరు | ఎస్.హెచ్.ఎస్ శ్రీవెంకటేష్ |
| ఇంటిపేరు | దుర్గుమహంతి |
| తండ్రి పేరు | డి.టి.వి.రమణమూర్తి |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 18-Sep-1994 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | B.TECH-CST/IT, పాన్-ఇండియా, ఫెయిర్ |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దళిమంత్రి - 96405 67625*

# ప్రతిభాస్థలి

## సకల కళల తళతళ – శివాజి తుంబలి భళా!



అటు సాహిత్యం,

ఇటు భావచిత్రాలతో అమోఘమైన కృషి చేస్తూ అత్యున్నత సేవలనందిస్తున్నారు తుంబలి శివాజీ.

'ప్రకృతి ఆదిదేవోభవ' అనే సందేశంతో తోటపల్లిలో డా.డి.పారినాయుడుచే నిర్వహించబడుతున్న జాతీయ స్థాయి సంస్థ 'జట్టు' వారి అన్నపూర్ణ వ్యవసాయ వాచకాల ముఖచిత్రాలు, ప్రతీపేజీనందూ వర్ణచిత్రాలతో శివాజీ కుంచె నుండి జాలువారిన చిత్రకళ గొప్ప సందేశాన్ని కీర్తిని తెచ్చిపెట్టాయి.

వీటితోపాటు వందలాది పుస్తకాలకు ఈయన వేసిన ముఖచిత్రాలు, పేజీలలో బొమ్మలు ముద్రించబడీ, శివాజీకి పలు పురస్కారాలు చేకూర్చాయి.

రేడియో, యూట్యూబ్, పత్రిక, టీవీ, మూవీలన్నింటా ఈయన అందెవేసిన చేయి.

ప్రధాన పత్రికలతో పాటు

సప్తగిరి, ఆరాధన, శ్రీవాణి పలుకు, కనకదుర్గప్రభ, విశాలాక్షి, వాసంతి, మొలక, ప్రియసుధ, దైవమ్, ఋషి పీఠం, హస్యానందం, ప్రస్థానం వంటి అనేక పత్రికలందు శివాజీ కవితలు, పద్యాలు, కథలు, వ్యాసాలు, బాలగేయాలు, చిత్రగేయాలు, బొమ్మలకథలు (కామిక్స్), చిత్రలేఖనాలు వందలాదిగా ప్రచురితమైనవి.

గో తెలుగు సుకథ, కహానియా వంటి డాట్ కామ్ పత్రికలందు కూడా శివాజీ ప్రతిభాపాటవాలు ప్రాచుర్యం పొందాయి.

"123ఫ్రం అమలాపురం, న్యాయంకావాలి, గిలిగింతలు, జులాయి, మనోడు, ఒకనువ్వుఒకనేను, ఒక్కడే వీరుడు_అల్లూరి సీతారామరాజు" బయోపిక్ చలన చిత్రాలకు గీతరచన, మాటలరచయితగా సినీరంగంలో వెలుగొందుతుండటం గొప్ప విషయం.

శివాజీ ప్రస్తుతం మరి కొన్ని తెలుగు సినీమాలలో పనిచేస్తూ తన ప్రతిభను చాటుతున్నారు.

రాష్ట్రంలో గల అన్ని పాఠశాలకూ సరఫరా చేసిరి. అందులో ఒక కథ మహారాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యలో భాగంగా 4వతరగతికి పాఠ్యాంశంగా కేటాయించారు.

"తానా" నిర్వహించిన ప్రపంచ స్థాయి డ్రాయింగ్ పోటీలలో విజేతగా నిలిచిన శివాజీని, అంతర్జాతీయ స్థాయి పురస్కారంతో "తానా" సత్కరించింది.

కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావు స్థాపించిన

నారంశెట్టి బాల సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఇటీవల బాలసాహితీవేత్త పురస్కారాన్ని పొందారు శివాజీ.

తలిశెట్టి రామారావు కార్టూన్ కళాపురస్కారం,

గుంటూరు మహీఆర్ట్స్ క్రియేషన్స్ పురస్కారం,

ఋషి పీఠం పురస్కారం, తెలుగు భాషాశ్రీ పురస్కారం,

రాష్ట్ర ప్రభుత్వ "చిత్రకళానిధి" బిరుదాంకిత పురస్కారం, చిత్రపతి పురస్కారాలతో పాటు తన రెండు దశాబ్దాల కళా సేవలో ఐదువందల వరకూ సన్మానాలు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు,











అవార్డులూ పలు ప్రభుత్వ, స్వచ్ఛంద సేవా సంస్థలచే పొందియున్నారు శివాజీ.

పార్వతీపురం మన్యం జిల్లా, లక్ష్మీనారాయణపురం అనే గ్రామంలో నివసిస్తున్న శివాజీ,

అదే జిల్లా జియ్యమ్మవలస మండలం, గెడ్డతిరువాడ గ్రామంలో, నారాయణమ్మ, రాములుమాస్టారనే పుణ్యదంపతులకు 1978లో జన్మించారు.

"గెడ్డతిరువాడ గ్రామ స్వరాజ్యం",

"మన పార్వతీపురం", "ఆనందబాల" అనే పత్రికలను స్వచ్ఛందంగా నడిపించి, తన సామాజిక బాధ్యతను చాటిచెప్పిన కళాసేవకుడు శివాజీ.

ఇటీవల పోర్ట్రేట్ డ్రాయింగ్ ద్వారా వందలాది సుప్రముఖుల చిత్రాల రూపకర్తగా శివాజీ,

అందరినీ అబ్బురపర్చుతూ మిక్కిలి అభినందనలు పొందుతున్నారు.

ఫ్రీలాన్స్ ఆర్టిస్ట్, కార్టూనిస్ట్, ఫోటోగ్రాఫర్, పత్రికా సంపాదకులు, స్క్రీన్ ప్లే, మాటల రచయిత, గీతరచయితగానే కాక, నిర్మాణబాధ్యతల వంటి కీలక పాత్రధారిగా శివాజీ గావిస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయం.

మోక్షమ్ మాసపత్రికకు శివాజీయే ఫోటో గ్రాఫర్, మరియు సహ సంపాదకత్వం వహించారు. దైవమ్, ఋషిపీఠం పత్రికలకూ ఈయనే ఉప సంపాదకులు.

వారానికోసారి డీడీలో ప్రసారమైన "అగ్నిసింహాసనం" అను వారం వారం సీరియల్, "పితృదేవోభవ" డైలీ సీరియల్, జగద్గురుశంకరలకు మాటల రచయితగా శివాజీ సాహిత్య సేవల్ని అందించారు.

"వలస పక్షులు" వంటి టెలీఫిలింస్ కార్యక్రమాలకు స్క్రీన్ ప్లే, మాటల రచయిత, నిర్మాణ రూపకల్పన చేస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి శివాజీ.

మంచి పుస్తకం, రాఘవేంద్ర పబ్లికేషన్స్ వంటి ప్రచురణ సంస్థలకు వందలకొలదీ ముఖచిత్రం, కథాచిత్రాల్ని శివాజీ చేతులతో రంగులద్దినవే.

ప్రభుత్వ పథకాలకు అనుగుణంగా తగు భావచిత్రాలకోసం రోజుల తరబడి ఆలోచించీ పలు అద్భుతమైన బొమ్మలు వేయగా ఎంపికైన సందర్భాలు శివాజీ చిత్రకళా పయనాన కోకొల్లలు.

ప్రజారోగ్యం, ఎయిడ్స్, కరోనా, మూఢనమ్మకాలు, పర్యావరణ, అక్షరాస్యతా మున్నగు ప్రభుత్వ ప్రచారాంశాలకు విజయగాథ (స్టోరీబోర్డ్)లనూ, చిత్రాలను వందలాదిగా సమకూర్చారు మన తుంబలి శివాజీ.

శివాజీచే "ఆదర్శబాల్యం" అనే పుస్తకాన్ని రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ రూపొందించి,

శ్రీహనుమవిజయం, స్వరార్చన, శరణంటిని శబరిగిరీశా వంటి టీవీ ఆల్బమ్స్ కి శివాజీయే గీతరచన. అంతేకాదు, యూట్యూబ్ చానెల్స్ కి సైతం ఎన్నో సందర్భోచిత దృశ్య గీతాల్ని అందించీ ప్రజల అభిమాన సందేశాలను పొందారు. ఈటీవీలో శ్రీ భాగవతం కు మాటలు, జెమిని టీవీలో వచ్చే సునంద, నీలాంబరి, అర్ధరాత్రి సీరియల్స్ కి టైటిల్ సాంగ్స్ శివాజీ రచనలే.

తుంబలి శివాజీ చిత్రకళా కౌశలం, సాహిత్య అభిలాష లను ఎంత పొగిడినా తక్కువే అనుట అతిశయోక్తి కాదు.

సామాజిక స్పృహతో కూడిన భావాలను విస్తృత పర్చుటకై.. ఈ రచనల బొమ్మల రంగాలను ఎంచుకున్న శివాజీకి ఇంకా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఆ భగవంతుడు చేకూర్చాలని ఆశిద్దాం.

వారి చిత్తశుద్ధితో కూడిన భావ సౌందర్యం మరిన్ని ఉషస్సులతో ప్రకాశించాలని ఆకాంక్షిద్దాం.

ముద్రణ కై జె..వి .చంద్రబాబు కు పంపినవారు శ్రీ కుదమ తిరుమల రావు ,ప్రధానోపాధ్యాయులు ,కొత్తవలస










# మన యూట్యూబర్స్

## మనలో ఒక కరోకే స్టార్ - ప్రొఫెసర్ డా. చౌదరి ప్రసాద్

డా. చౌదరి ప్రసాద్ గారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో నవంబర్ 1971 మరియు ఏప్రిల్ 1993 మధ్య పనిచేశారు. తర్వాత ఆయన 20 సంవత్సరాలు అకడమిక్స్‌లో పనిచేశారు. ప్రస్తుతం 70 ఏళ్ల వయసులో బెంగళూరులో స్థిరపడ్డారు. ఆయన AIPSKA మరియు AISKAలో చురుకైన శిష్టకరణం సంఘం నాయకుడు.



ఆయనకి సంగీతం మరియు గానం పట్ల ఇష్టం చిన్నతనంలోనే మొదలైంది. ఖాళీ సమయాల్లో తన తండ్రి పాత మధురమైన తెలుగు క్లాసికల్ సినిమా పాటలు పాడడం వినేవాడు. ఆయన ఎప్పుడూ శిక్షణ లేదా సంగీత తరగతులకు వెళ్ళలేదు. 1965లో ఒక సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని తెలుగు సినిమాలోని ప్రముఖ పాట పాడి ప్రథమ బహుమతి పొందారు. ఆ తర్వాత, ఇది అప్పుడప్పుడు మాత్రమే అభిరుచిగా మిగిలిపోయింది.

TAPMI, మణిపాల్‌లో (ప్రముఖ MBA ఇన్‌స్టిట్యూట్) ప్రొఫెసర్‌గా, క్యాంపస్‌లో యువ మేనేజ్‌మెంట్ విద్యార్థుల మధ్య ఉన్న అభిరుచిని పునరుద్ధరించారు. తరువాత, 2018లో ఆయన తన ఆపిల్ 6 ఐఫోన్‌ను కెమెరా-కమ్-మైక్ మరియు హెడ్‌ఫోన్‌లతో ల్యాప్‌టాప్‌గా ఉపయోగించడు మరియు కరోకే పాటలు, సోలోలు మరియు యుగళగీతాలను హిందీ మరియు తెలుగులో రికార్డ్ చేయడం ప్రారంభించారు మరియు ఆయన యూట్యూబ్ పేజీలో అప్‌లోడ్ చేసేవారు. ఆయన వివిధ రకాల కరోకే పాటలను కవర్ చేస్తూ 218 వీడియోలను పోస్ట్ చేశారు- 'ప్రొఫె. డా. చౌదరి ప్రసాద్ గారు వాటిని - YouTube', ఫేస్‌బుక్ పేజీలో పోస్ట్ చేయడంతోపాటు వాట్సాప్‌లో స్నేహితులతో పంచుకునేవారు. ఆయన స్నేహితులు చాలా మంది ఆయనలో దాగి ఉన్న ప్రతిభను చూసి ఆశ్చర్యపోయారు మరియు ప్రశంసించారు.

ఆ తర్వాత కోవిడ్-19 వైరస్ మరియు 2020-2022లో లాక్‌డౌన్‌లు వచ్చాయి. అదే సమయంలో, యూట్యూబ్ మరియు స్టార్‌మేకర్ యాప్‌లో ఆయన కచేరీ గానం ఆయను ఆ పనిలో నిమగ్నం చేస్తూ మరియు భయాందోళనతో కూడిన సమయాన్ని సైతం ఆనందంగా గడిపింది. స్టార్‌మేకర్ అనేది స్టార్ టీవీ ఛానెల్ గ్రూప్ అభివృద్ధి చేసిన హైటెక్ ప్లాట్‌ఫారమ్, ప్రపంచవ్యాప్తంగా 60 మిలియన్ల మంది సభ్యులు ఉపయోగిస్తున్నారు. స్టార్‌మేకర్ 'ప్రపంచవ్యాప్తంగా 60M+ సంగీత ప్రియులతో కలిసి పాడెందుకు అవకాశం కలదు.

ప్రతి పాల్గొనేవారు ప్రొఫైల్ సమాచారం, ఛాయాచిత్రాలు మరియు ఆల్బమ్‌లతో అతని లేదా ఆమె స్వంత పేజీని కలిగి ఉంటారు, పాటలను కాలక్రమానుసారంగా చూపుతారు. ఒక పాట పూర్తయినప్పుడు, పనితీరు/ స్కోర్‌ల ఆధారంగా పొందబడతాయి మరియు ఇది గ్రేడ్‌ల ద్వారా స్కోర్ మార్కులను కూడా సూచిస్తుంది. A++ (అత్యధిక), A+, A, B, C లేదా D (అత్యల్పంగా) తద్వారా గాయకుడు తిరిగి ప్రదర్శించడానికి మరియు వారి పనితీరును మెరుగుపరచడానికి అతని లేదా ఆమె మనస్సును ఏర్పరచుకోవచ్చు. శ్రోతలు మెచ్చుకోనుటకు మరియు బహుమతులు అందించడానికి ఒక నిబంధన ఉంది (పాయింట్లలో). చివర్లో, ప్రతి పాటకు 'డైలీ ర్యాంకింగ్' మరియు తర్వాత 'టోటల్ ర్యాంకింగ్' కేటాయించబడుతుంది.

తెలుగు, హిందీ మరియు ఇంగ్లీషులో సోలోలు మరియు యుగళగీతాలు పాడేందుకు, సాహిత్యం మరియు ట్రాక్ సంగీతంతో ఆయనకు మద్దతునిచ్చే మొబైల్ ఫోన్ మరియు యాప్‌ని ఉపయోగించడాన్ని ఆయన




ఆనందిస్తారు. మూడు సంవత్సరాలలో, ఆయన హిందీ మరియు తెలుగు యుగళగీతాలు పాడటానికి దాదాపు 100 మంది మహిళా సభ్యులతో కలిసి పనిచేశారు. ఆయన గొప్ప గాయకుల మరియు అభిమాన మెలోడీలన్నింటినీ రికార్డ్ చేశారు. వీరిలో తెలుగు సినీ గాయకులు: 1. ఘంటసాల వెంకటేశ్వరరావు 2. పిబి శ్రీనివాస్ 3. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 4. మాధవ పెద్ది & పిఠాపురం నాగేశ్వరరావు 5. ఎం. బాలమురళీకృష్ణ 6. కెబికె మోహన్ రాజ్ 7. కెజె యేసుదాస్ 8. రామకృష్ణ 9. ఉదిత్ నారాయణ్ 10. మహమ్మద్ రఫీ 11. రఘునాథ్ పాణిగ్రాహి 12. ఏఎమ్ రాజా మరియు 13. చిత్తరంజన్ (AIR)గలరు.

అదేవిధంగా, ఆయన హిందీ మెలోడీలలో 1. మహమ్మద్ రఫీ 2. కిషోర్ కుమార్ 3. మన్నా డే 4. మహేంద్ర కపూర్ 5. హేమంత్ కుమార్ 6. తలత్ మహమూద్ 7. KL సైగల్ 8. SD బర్మాన్ 9. శైలేంద్ర సింగ్ 10. SP బాలసుబ్రహ్మణ్యం 11. భూపేందర్ సింగ్ 12. జగ్జీత్ సింగ్ 13. ఉదిత్ నారాయణ్ 14. సోను నిగమ్ 15. సుదేశ్ భోంస్లే 16. ముఖేష్ 17. కుమార్ సాను 18. కెజె యేసుదాస్ 19. అమితాబ్ బచ్చన్ 20. నితిన్ ముఖేష్ 21. ఎఆర్ రెహమాన్ 22 గులామ్ ఆలీ పాటలు 1930ల చివరి నుండి ఇటీవలి కాలం వరకు సాగుతాయి.

డాక్టర్ ప్రసాద్ గారి పేరు మీద స్టార్‌మేకర్ యాప్‌లో రెండు పేజీలు ఉన్నాయి. ఆయన ప్రతిరోజూ సగటున 4-5 పాటలను రికార్డ్ చేస్తారు. ఒకే రోజు అత్యధికంగా 28 పాటలను రికార్డ్ చేశారు.ఈ రోజు తేదీ నాటికి, ఆయన మొత్తం 4, 167 కరోకే పాటలు (2, 628 + 1, 539), సోలోలు మరియు యుగళగీతాలు, తెలుగు మరియు హిందీ, ఆడియో మరియు వీడియోలలో పోస్ట్ చేసారు, అలాగే YouTube పేజీలో 218 వీడియోలు, తద్వారా మొత్తం 4, 385 పాటలు ఉన్నాయి. వాటిలో 35% కంటే ఎక్కువ A++ గా గ్రేడ్ చేయబడ్డాయి. భజనలు, భక్తిగీతాలు, గజల్స్, పేట్రియాటిక్, రొమాంటిక్ మరియు విషాద గీతాలు మరియు బోనీ-M మరియు ABBA సమూహాల నుండి కొన్ని ఆంగ్ల సంఖ్యలు కూడా ఉన్నాయి. ఆయన స్వర్గీయ శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు గారి యొక్క పుష్ప విలాపం, తల నిండా పూదండ దలిచిన రాణి, బహుదూరపు బాటసారి, పడకే నా రాణి మొదలైన కొన్ని ప్రైవేట్ తెలుగు పాటలను కూడా పోస్ట్ చేసారు. మరియు ఆయన స్వర్గీయ శ్రీ ఎం బాల మురళీకృష్ణ యొక్క నాలుగు శాస్త్రీయ పాటలను కూడా పాడారు.

ఆయన పాటలన్నీ 1.20 నుండి 10.0 నిమిషాల కంటే ఎక్కువ నిడివి గల సాధారణ మెలోడీలు. కొన్ని జనాదరణ పొందిన పాటలు ఒకటి కంటే ఎక్కువసార్లు పునరావృతమవుతాయి. అదేవిధంగా, కొన్ని యుగళగీతాలు వేర్వేరు భాగస్వాములతో చాలాసార్లు ప్రదర్శించబడ్డాయి. మొదటి పేజీలో, ఆయనకి 6, 900 మంది అనుచరులు ఉండగా, ఆయనను 1, 100 మంది సభ్యులు అనుసరిస్తున్నారు. దాదాపు 2, 600 పాటలు ర్యాంక్ పొందాయి. ఆయన 27 రకాల బహుమతులలో 1, 07, 063 విలువైన 50, 387 గిఫ్ట్ పాయింట్‌లను అందుకున్నారు. 2, 600 పాటలలో 346 పాటలకు నం.1 స్థానం దక్కించుకున్నారు, 900 పాటలకు నం. 1 నుండి 5 మరియు 1, 251 పాటలకు నం. 1 నుండి 10 వరకు అత్యధిక రోజువారీ ర్యాంక్‌లను అందుకున్నారు.

రెండవ పేజీలో, ఆయనకు 5, 100 మంది అనుచరులు ఉండగా, ఆయన 350 మంది సభ్యులను అనుసరిస్తారు. దాదాపు 1, 478 పాటలు ర్యాంక్ చేయబడ్డాయి. ఆయన 7 రకాల బహుమతులలో 64, 584 విలువైన 32, 253 గిఫ్ట్ పాయింట్‌లను అందుకున్నారు. 1, 500 పాటలలో, ఆయన 514కి నం.1, 882కి నం. 1 నుండి 5 మరియు 1, 032 పాటలకు నం. 1 నుండి 10 వరకు అత్యధిక రోజువారీ ర్యాంకింగ్‌లను అందుకున్నారు. పదవీ విరమణ తర్వాత సంవత్సరాలలో ఆయన ఈ అభిరుచితో తనను తాను చాలా సంతోషంగా ఉంచుకుంటారు.

# ఆరోగ్యమస్తు

## మధుమేహగ్రస్తులు తీసుకోదగ్గ ఫలాలు

"Diabetes: డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తినవచ్చా..? వైద్య నిపుణులు ఏమంటున్నారు"..?

ప్రస్తుతమున్న కాలంలో డయాబెటిస్ బారిన పడేవారి సంఖ్య పెరిగిపోతోంది. ప్రతి ఇంటికి షుగర్ వ్యాధి ఉన్న వారు ఉంటున్నారు. డయాబెటిస్ ఉన్నవారు తిండి విషయంలో చాలాసార్లు నోరు కట్టుకుని ఉండాల్సి వస్తుంది. ఏది తినాలన్నా ముందు వెనుక ఆలోచించాల్సి ఉంటుంది. షుగర్ కారణంగా ఎలాగూ స్వీట్లు తినలేరు.. ఆరోగ్యాన్నిచ్చే పండ్లు తినాలన్నా ఎన్నో సందేహాలు వస్తున్నాయి. పండ్లలోనూ చక్కెరస్థాయిలు ఉంటాయి కాబట్టి ఏవి తినొచ్చు.. ఏవి తినరాదు అనే అనుమానాలు చాలా ఉంటాయి. మరి అవేంటో ఇప్పుడు చూద్దాం..


1."జామ కాయ"

డయాబెటిస్ ఉన్నవారికి జామ ఎంతో మంచిది. జామలో



ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గించి శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. జామకాయలో విటమిన్ ఏ, సీతో పాటు వివిధ రకాల యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి

2."పుచ్చకాయ"



పుచ్చకాయ తియ్యగా ఉండటం వల్ల దీన్ని తినొచ్చా లేదా అని చాలామందికి ఓ సందేహం ఉంటుంది. అయితే పుచ్చకాయ విషయంలో ఆ భయం అక్కర్లేదు. ఎందుకంటే ఆయా ఆహార పదార్థాల్లోని గ్లూకోజ్ రక్తంలో ఎంత వేగంగా కలుస్తుందనేదాన్ని గ్లైసెమిక్ ఇండెక్స్(జీఐ)తో సూచిస్తారు. పుచ్చకాయ తినడం వల్ల డయబెటిస్ అదుపులో ఉంచుకోవచ్చు. పుచ్చకాయలో జీఐ 72 శాతం ఉంటుంది. కానీ ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండి పిండిపదార్థం చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి పుచ్చకాయ తిన్నప్పుడు వెంటనే గ్లూకోజ్ పెరిగినప్పటికీ వెంటనే తగ్గిపోతుంది.

3."రేగు పండ్లు":

రేగు పండల్లో క్యాలరీలతో పాటు గ్లైసెమిక్ సూచీ కూడా



తక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని కూడా షుగర్ వ్యాధి ఉన్నవారు తినవచ్చు.

4. "యాపిల్"

ప్రతిరోజు యాపిల్ తినడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని



వైద్య నిపుణులు చెబుతుంటారు. యాపిల్‌లో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్లు, ఫైబర్ అధికంగా ఉంటుంది. యాపిల్‌లో పెక్టిన్ అనే ఒక రసాయనం ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెరను సగానికి తగ్గిస్తుంది. దీని జీఐ 38 మాత్రమే. అందుకే యాపిల్ తినడం మంచిదే. అయితే యాపిల్ పెద్ద సైజ్‌లో ఉంటే సగం తింటే చాలు.

5. "బొప్పాయి":



డయాబెటిస్ ఉన్నవారు బొప్పాయిని తప్పకుండా తినాలి. ఈ బొప్పాయి డయాబెటిస్‌ను అదుపులో ఉంచే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో హానికరమైన ఫ్రీరాడికల్స్ నుంచి షుగర్ వ్యాధిగ్రస్తులను రక్షించే ఎంజైమ్‌లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలోని షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి.

6. "ఆరెంజ్":

ఆరెంజ్‌లో జీఐ తక్కువగా ఉంటుంది. అధిక మొత్తంలో



యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇందులో విటమిన్ ఏ, సీ, ఈ, ల్యూటిన్, బీటాకెరోటిన్ ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు మధుమేహ రోగుల్లో షుగర్ లెవల్స్‌ను అదుపు చేయడంలో దోహదం చేస్తాయి.

7. "దానిమ్మ":



దానిమ్మలో జీఐ 18గా ఉంటుంది. అలాగే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. అందుకే వీటిని తినడం వల్ల రక్తంలో చక్కెరస్థాయిలు అదుపులో ఉంచుకోవచ్చు.

8. "నిమ్మకాయ":



సిట్రస్ జాతికి చెందిన నిమ్మకాయలో అనేక ఔషధ గుణాలున్నాయి. ఇందులో విటమిన్ సీ అధికంగా ఉంటుంది. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాబట్టి ఇవి శరీరంలోని చక్కెరస్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి

9. "కివీస్"



ఇందులో విటమిన్ సీ, ఫైబర్, పొటాషియం, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు కివీస్‌లో అధికంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అందుకే కివీస్ తినడం వల్ల డయాబెటిస్ తీవ్రత తగ్గుతుంది

లోకా సమస్తా సుఖినోభవన

సేకరణ -జె .వి.చంద్రబాబు

# సౌందర్యమస్తు

## ఈ సీజన్ లో పాటించాల్సిన టాప్ 5 సహజ సౌందర్య చిట్కాలు

1) కొబ్బరి నూనె మసాజ్

కొబ్బరి నూనెతో శరీరాన్ని తల నుండి కాలి వరకు మసాజ్ చేయండి. జుట్టుకు దాని ప్రయోజనాల గురించి ఇప్పటికే అందరికీ తెలుసు. చర్మానికి, స్నానానికి ముందు కొబ్బరి నూనెతో క్రమం తప్పకుండా మసాజ్ చేస్తే చర్మం పొడిబారకుండా కాపాడుతుంది. ఇది కండరాలు మరియు కీళ్ల



నొప్పుల నుండి ఉపశమనం పొందేందుకు కూడా సహాయపడుతుంది.

చిట్కా: విశ్రాంతిగా నిద్రపోవడానికి మీరు పడుకునే ముందు కొబ్బరి నూనెను మీ పాదాలకు రాయండి.

2) టీ ట్రీ ఆయిల్ ఇన్ఫ్యూజ్డ్ మాయిశ్చరైజర్

టీ ట్రీ ఆయిల్ అనేది చాలా మంది ప్రమాణం చేసే ఒక ప్రసిద్ధ మోటిమలు-పోరాట పదార్థం. మీరు ఇప్పటికే మీ చర్మ రకానికి పని చేసే మంచి మాయిశ్చరైజర్ని కలిగి ఉంటే, ఆ మొటిమల చికిత్సకు మీకు కొంత అదనపు సహాయం అవసరమైతే, మీ చర్మంపై వర్తించే ముందు దానితో కొంచెం టీ ట్రీ ఆయిల్ కలపండి.టీ ట్రీ ఆయిల్ తక్షణమే మీ రెగ్యులర్ మాయిశ్చరైజర్ను తీవ్రమైన మొటిమల-ఫైటర్గా మార్చగలదు. మీ అరచేతి పైభాగంలో మీ మాయిశ్చరైజర్ను బఠానీ పరిమాణంలో తీసుకోండి మరియు దానికి ఒక చుక్క టీ ట్రీ ఆయిల్ జోడించండి. దీన్ని మీ వేలితో



కలపండి మరియు మీ ముఖానికి అప్లై చేయండి.

చిట్కా: మీరు మొటిమల గాయంపై నేరుగా టీ ట్రీ ఆయిల్ను కూడా వేయవచ్చు.

3) కాఫీ ఫేస్ ప్యాక్

కాఫీ పౌడర్ అనేది ఎక్స్ఫోలియేట్ చేయడం నుండి మీ చర్మాన్ని ప్రకాశవంతం చేయడం మరియు బిగుతుగా చేయడం వరకు ప్రతిదీ చేసే ఒక పదార్థం. కాఫీ పౌడర్తో తయారు చేసిన ఫేస్ ప్యాక్ బ్రేక్అవుట్లను నివారించడంలో సహాయపడుతుంది, డార్క్ స్పాట్స్ ఫేడ్ చేస్తుంది మరియు చర్మం ఏకరీతిలో మెరుస్తూ ఉంటుంది.

ఒక టేబుల్ స్పూన్ కాఫీ పౌడర్, అర టీస్పూన్ పసుపు పొడి మరియు ఒక టేబుల్ స్పూన్



పెరుగును ఒక గిన్నెలో వేసి పేస్ట్ లా తయారు చేయండి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 30 నిమిషాల తర్వాత కడిగేయండి.

చిట్కా: కడిగే సమయంలో, రంధ్రాలను అన్‌లాగ్ చేయడానికి వృత్తాకార కదలికలలో రుద్దండి.

4) బీట్‌రూట్ చీక్ స్క్రబ్

మీరు బ్లష్ ధరించడం ఇష్టపడితే కానీ ఈ సీజన్‌లో మేకప్‌ను ఉపయోగించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తుంటే, ఈ చిట్కా మీకోసమే. సహజంగా ఎర్రబడిన బుగ్గల కోసం, బీట్‌రూట్ స్క్రబ్‌ని



ఉపయోగించి రక్త ప్రసరణను ఉత్తేజపరిచి, గులాబీ రంగును జోడించండి. కేవలం సగం బీట్‌రూట్ తురుము మరియు ఒక టేబుల్ స్పూన్ చక్కెరతో కలపండి.ఒక నిమిషం పాటు వృత్తాకార కదలికలలో స్క్రబ్ చేయడం ద్వారా మీ బుగ్గలపై ఈ స్క్రబ్‌ని ఉపయోగించండి. ఇది మరొక నిమిషం పాటు మీ చర్మంలోకి శోషించనివ్వండి. నీటితో శుభ్రం చేసుకోండి మరియు రోజీ చీక్ మాస్క్‌ని ఆస్వాదించండి.చిట్కా: ఫేస్ వాష్‌తో మీ ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత ఇలా చేయండి. ఇది పూర్తయిన తర్వాత మాయిశ్చరైజర్ మీద వేయండి.

5) తామర కోసం షియా బటర్ బామ్

తామర అనేది చర్మం మంటకు మరో పదం. మీరు సేఫ్టీ మాస్క్‌లు ధరించడం వల్ల చర్మం మంటను ఎదుర్కొంటుంటే, మీ చర్మం పొడిబారడం, దురద, కరుకుదనం మరియు గడ్డలతో ఎర్రబడిన పాచెస్‌ని మీరు గమనించవచ్చు. ఈ షియా బటర్ బామ్ తక్షణమే ఉపశమనానికి సహాయపడుతుంది. ఐదు టేబుల్ స్పూన్ల ఆర్గానిక్ కొబ్బరి నూనె, రెండు టేబుల్ స్పూన్ల బాదం నూనె, మూడు టేబుల్ స్పూన్ల షియా బటర్, రెండు టేబుల్ స్పూన్ల బీస్‌వాక్స్‌ను ఒక గాజు గిన్నెలో వేసి మైక్రోవేవ్‌లో వేయండి.వేడిచేసిన పదార్థాలు చల్లబడిన తర్వాత, రెండు టేబుల్ స్పూన్ల సేంద్రీయ తేనె మరియు 20 నుండి 25 చుక్కల లావెండర్ లేదా జెరేనియం వంటి ముఖ్యమైన నూనెలను గిన్నెలో వేసి, అన్ని పదార్థాలను కలపడానికి బాగా కదిలించు.ఈ మిశ్రమాన్ని గ్లాస్ జార్ లేదా కాస్మెటిక్ టిన్‌లోకి మార్చండి మరియు అవసరమైనప్పుడు శుభ్రమైన చర్మానికి అప్లై చేయండి.



చిట్కా: ఈ ఔషధతైలం ఒక సంవత్సరం షెల్ఫ్ జీవితాన్ని కలిగి ఉంటుంది. దానిని చల్లని పొడి ప్రదేశంలో నిల్వ చేయండి.

*-డి.శిల్ప పంచుకున్న చిట్కాలు*

# భూగ్రహాన్ని కాపాడుదాం

## పర్యావరణ కాలుష్య నివారణ దినోత్సవం

**జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం (డిసెంబర్ 2) సందర్భంగా:**

కాలుష్య కారకాలు గురించి తెలుసుకుంటే, వాటి నివారణ కోసం చర్యలు తీసుకుంటూ, ఆనందమైన భవిష్యత్తును అనుభవిస్తూ, మన పిల్లలకు మంచి భవిష్యత్తును ఇచ్చినవారం అవుతాం లేదా మన పిల్లలకు భవిష్యత్తులో గుక్కెడు మంచి నీటిని కూడా ఇవ్వలేనివారం అవుతాం.

ఆలోచనే కాకుండా - ఆచరణ కూడా ముఖ్యం.

నివారణ చర్యలు చేపట్టకపోతే 2030వ సంవత్సరానికి మన భూతాపం పెరిగి, నీటి ఎద్దడిని ఎదుర్కోవచ్చు. వాతావరణ మార్పుల ప్రభావం మానవ జీవన శైలిపై ప్రభావితం కావడం వలన, మానవ జీవన శైలిలో మార్పులు జరిగి, అరాచకాలు, అకృత్యాలు పెరిగే అవకాశానికి మనం పునాదులు వేస్తున్నాం.. అందుకే కాలుష్య నివారణ కోసం ఈ రోజు నుండే అడుగులు వేద్దాం.

కాలుష్య కారకాలు:




1.నీటి కాలుష్యం : పారిశ్రామిక వ్యర్థాలను, ప్లాస్టిక్, చమురు (రిగ్గింగ్), పురుగు మందుల అవశేషాలు, ఇతర వ్యర్థాలను నదులు, సముద్రాలలో వదలడం వలన జల కాలుష్యం ఏర్పడి మానవ, జంతు మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. నేటి నదులు మురికి కూపాలుగా మారుతున్నాయి. తాగడానికి మంచి నీరు కొనుక్కోవలసిన దుస్థితి ఏర్పడింది. కాబట్టి నీటి వనరులు అయిన చెరువులు, నదులు, సముద్రాలను కాలుష్య బారినుండి





కాపాడాలి.

2.వాయు కాలుష్యం: పరిశ్రమలు, వాహనాలు వెలువరించే వాయువులు, బహుళ అంతస్థుల భవనాల నిర్మాణం వలన వెలువడే అతి సూక్ష్మ ధూళి కణాలు, శీతలీకరణ, థర్మల్ విద్యుత్ తయారీ ద్వారా వెలువడే కార్బన ఉద్గారాల వలన భూతాపం పెరిగి, పర్యా వరణ సమతుల్యత లోపించి, అకాల వర్షాలు, తుఫానులు, భూకంపాలు సంభవిస్తున్నాయి. అడవులను రక్షించుకొని, సముద్ర తీరాలలో చెట్లను పెంచడం వలన వాతావరణ సమతుల్యత ఏర్పడి, కాలుష్యం తగ్గుతుంది.

3. నేల కాలుష్యం: విచ్చలవిడిగా నేలను రసాయనిక ఎరువులు, పురుగు మందులు ద్వారా కలుషితం చేయడం, అడవులను నరికి వేయడం, చెరువులను, నాళాలను, చిత్తడి నేలలు ను ఆక్రమించి, ఆ ప్రదేశాలలో స్థిరాస్తి వ్యాపార భవనాలు నిర్మించడం, భూ




వనరులను, సరి పడినంత ఆహారం కోసం మరియు, సరిపోయినంత నివాస యోగ్యం కాకుండా, యథేచ్ఛగా విపరీతంగా వాణిజ్య పరంగా ఉపయోగించడం ద్వారా నేలను కలుషితం చేస్తూ సమతుల్యమైన, సహజమైన ఆహారానికి మానవులు, ప్రాణులు దూరం అవుతున్నారు. శాస్త్రీయ దృక్పథంతో భూసారాన్ని



రక్షించుకుంటూ, వన్య ప్రాణులను, చిత్తడి అడవులను రక్షించుకోవడం వలన నేల కాలుష్యం తగ్గించుకోవచ్చు.

4. శబ్ద కాలుష్యం: ఎక్కడ చూసినా రణగొణ ధ్వనులే.

వాహనాలు, పరిశ్రమలు, నిర్మాణాలు వలన వచ్చే శబ్ద కాలుష్యమే కాకుండా, జన సమూహాలు పార్టీల పేరుతో, ఉత్సవాలు పేరుతో, మీటింగులు పేరుతో మితిమీరిన శబ్ద కాలుష్యంతో సమస్త ప్రాణుల మనుగడకు అపాయం కలిగిస్తున్నారు. మితిమీరిన శబ్దం - మానవ ఆరోగ్యం పై పరోక్షంగా ప్రభావం చూపి, ఆసుపత్రి పాలుచేస్తుంది. కాబట్టి శబ్దాలను తగు మోతాదులో వెలువరించడం, వినడం చేయడం ద్వారా ఈ శబ్ద కాలుష్యాన్ని నివారించవచ్చు.

లోకాసమస్త సుఖినో భవంతు

*అనంత ప్రసాద్ డొంకాడ*

*ఫోన్: 9963436716*

*ఈ మెయిల్: apdonkada@gmail.com*

# మన సంపదలు

## సుభాషితాలు

శ్లోకము || అసూయైక పదం మృత్యుః
అతివాదః శ్రియో వధః|
అశుశ్రూషా త్వరా శ్లాఘా
విద్యాయాః శత్రవస్త్రయః||

తాత్పర్యము || విద్యాభ్యాస విషయంలో ఇతరులయందు ద్వేషము, అసూయ మృత్యువు వంటివి... అనవసరంగా అతిగా మాట్లాడుట విద్యాభివృద్ధిని నశింపజేయును... గురుసేవ చేయకుండగా, కీర్తియందు తొందరపాటు కలిగి ఉండుట... అను ఈ మూడు విద్యకి శత్రువులు.

***

శ్లో || సా విద్యా యా మదం హన్తి
సా శ్రీర్యార్థిషు వర్షతి|
ధర్మానుసారిణీ యా చ
సా బుద్ధిరభిధీయతే||

తా || ఏదైతే అహంకారమును తొలగించునో అదే విద్య... ఏదైతే యాచకుల కోరికలను తీర్చునో అదే ధనము... ఏదైతే ధర్మబద్ధముగా ఆలోచించునో అదే బుద్ధి... అని చెప్పబడుతున్నది.

***

శ్లో || న వ్యాప్తిరేషా గుణినో
గుణవాన్ జాయతే ధ్రువమ్|
చన్దనోఽనలసన్దగ్ధో
న భస్మ సురభిః క్వచిత్||
--- దృష్టాన్తకలికాశతకమ్ ---

తా || చందనం సువాసనా భరితమైనప్పటికి, అది అగ్నిచేత కాల్చబడినప్పుడు దాని భస్మానికి ఆ సువాసన ఎట్లుండదో, అలానే గుణవంతునికి గుణవంతులైన సంతానమే కలుగుతారనే నియమమేమీ లేదు.

***

శ్లో || కిం దాతురఖిలైర్దోషైః కిం లుబ్ధస్యాఖిలైర్గుణైః|
న లోభాదధికో దోషః న దానాదధికో గుణః||

తా || దాతకు లోపాలు ఎన్ని ఉంటే ఏమిటి? పిసినారికి ఎన్ని గుణాలు ఉంటే ఏమిటి? పిసినారితనం కన్నా గొప్ప దోషం లేదు. దానం కన్నా గొప్ప గుణం లేదు.

***

శ్లో || సత్కృతిర్నైవ కర్తవ్యా దుష్కృతేరపి కేనచిత్|
స ఏవోపకృతేరర్థః కాలేఽజస్మిన్ ప్రాయశః ఖలు||

తా || ఈరోజులో ఎవరికీ పనిగట్టుకుని మరీ ఉపకారము చేయనవసరం లేదు... బహుశా, అపకారము చేయకుండా ఉండటమే ఉపకారము చేసినంత ఫలం.

## శరణాగతి



గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.

శిష్యుడు గురువుకు పూర్తిగా శరణాగతిలో ఉండాలి. గురువు అనేది సంసార సాగరాన్ని దాటడానికి శిష్యుని జీవితంలో కనిపించే దేవతా అవతారం. అలా జరగాలంటే నిజమైన లొంగుబాటు అవసరం. సందేహం ఉత్పన్నమయ్యే చోట నిజమైన శరణాగతి ఉండదు. విద్యార్థికి గురువుపై విశ్వాసం ఉంటే భక్తి అభివృద్ధి చెందుతుంది.

భక్తి లేని శిష్యుడు గురువుగారి కృపను స్వీకరించలేడు. శరణాగతి అనేది భక్తి యొక్క పరిపక్వతను సూచిస్తుంది. శరణాగతి అనేది శిష్యుని గురువు నుండి ఏదైనా స్వీకరించి అంగీకరించే స్థితిని సూచిస్తుంది. ఒకవేళ గురువు అతన్ని అధఃపాతాళంలోకి దూకమని అడుగితే దూకాల్సిన స్థితిలో ఉండాలి. తల్లి ఒక కొమ్మ నుండి ఒక కొమ్మకు మరియు ఒక చెట్టు మరొక చెట్టుకు దూకుతుండగా పిల్ల కోతి తల్లి కోతిని వదలకుండా పట్టుకుంటుంది. పిల్లి పిల్ల, తల్లి దానిని తన దవడలలో పట్టుకుని గోడలు దూకినపుడు ఇబ్బంది పడకుండా అలాగే ఉంటుంది. గురువు మరియు శిష్యుల మధ్య ఉన్న సంబంధం అలాంటిది. సంపూర్ణ శరణాగతి శిష్యుని భక్తికి సంకేతం మరియు మోక్షానికి దారితీసే ఏకైక మార్గం.

శరణాగతి అనేది భగవంతుని వైపు కూడా ఉండాలి, మనం ఏ పరిస్థితిలో ఉన్నామో, అది భగవంతుడు ఇచ్చినదే అని అంగీకరించాలి. పరిస్థితితో విపరీతమైన పోరాటం, మన ప్రవృత్తులకు వ్యతిరేకంగా, మరియు మితిమీరిన అభిరుచిని వ్యక్తం చేయడం తరచుగా స్నేహపూర్వక పరిస్థితికి దారితీయదు. బదులుగా క్లిష్ట పరిస్థితి ఎందుకు ఇవ్వబడినది అని అర్థం చేసుకోవడానికి మరియు విశ్లేషించడానికి తన లోపలికి తొంగి చూడటం, శిష్యుడికి శరణాగతిలో ఉండే అలవాటును పెంపొందిస్తుంది. ప్రకృతి శక్తివంతమైనది మరియు దానితో పోరాడకూడదు. శక్తివంతమైనది ఏదైనా మనోహరమైనది మరియు కరుణతో కూడినది. తనను తాను లొంగిపోయే యోగికి సాధారణంగా సమస్యలు రాకుండా ప్రకృతి సాహకరిస్తుంది. పిల్లి పిల్ల తల్లి దవడలతో కొరికి పట్టుకొనడము ఇటువంటిదే. బుద్ధి మరియు మనస్సు నిజమైనవి కావు అని తెలుసుకొని, నిజమైన యోగి వాటిని గురువుకు లేదా దేవతకి అప్పగించి, వాటిని మోక్షం పొందడానికి అనుకూలంగా మార్చమని కోరుకొనును. శరణాగతిలో ఉన్న యోగి మనస్సులో, గురువు తనను మోక్షానికి నడిపించడు అని తన ఎటువంటి సందేహం ఉండదు. అభివృద్ధి చెందిన యోగి, చుట్టూ ఉన్న ప్రతిదీ మరియు ప్రతి ఒక్కరూ దైవము యొక్క అవతారం, అని తలంచి తనకు ఎదురైన ప్రతి ఒక్కరికీ లొంగిన భావములో ఉంటాడు. ఇది అతనిని నిర్భయంగా మరియు దయగలదిగా చేస్తుంది. ఇది అతనిలో నిజమైన పరిశీలనను అభివృద్ధి చేస్తుంది, మరియు అతను ప్రాపంచిక జీవితాన్ని అధిగమించి ఉంటాడు.

# ఐక్యవేదిక విశేషాలు

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**


చంద్రబాబు జేపీ
80748 00939

**గౌరవ సంపాదకులు**


సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**సహ సంపాదకులు**


చంద్రమౌళి డబ్బీరు
70139 42649


అవిలాల శ్రీధర్
70757 35811


రవి కరకవలస
96522 33372


ఆర్తి పట్నాయక్
83191 11213

**ప్రచురణ కర్త**


నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533

**ఉప ప్రచురణ కర్త**


వందన ఆదివిష్ణు
80560 18566

**కరెస్పాండెంట్లు**


నరేష్ దశిమంత్రి
96405 67625


నరసింహారావు మంత్రి
87127 15448


దశమంతరావు శిల్ప

## అంతర్జాలంలో ఐక్యవేదిక

- https://skiv.online
- https://sistakaranam.org
- https://skiv.online/VivahaVedika
- https://www.facebook.com/sistakaranam.community
- https://www.instagram.com/sistakaranamikyavedika/
- https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

### ఆన్‌లైన్ / సోషల్ మీడియా బృందం


భరత్ వికాస్


యజ్ఞ వివేక్

## ఇతర ఐక్యవేదిక సభ్యులు, శ్రేయోభిలాషులు


నరేష్ దశిమంత్రి


సురేష్ డబ్బీరు


బాలగంగాధర్ మంత్రి


మహేశ్వర్ నాగుమంత్రి


శ్రీనివాస లుంబూరు


రాజేష్ అంపోలం


అనంత ప్రసాద్ డొంకాడ


"కవి" మూర్తి


నారాయణరావు మోటూరి


శ్రవణ్ రాయగడ


సత్యారావు బలివాడ


గౌరీప్రసాద్ కరకవలస

## శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

## పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టి భావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్ధన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.